AKANDA BHOOMI RNI : APTEL/2022/84042
అఖండ భూమి
ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక
ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో అఖండ భూమి తెలుగు దినపత్రికకు జిల్లా ఇన్చార్జులు నియోజకవర్గం ఇన్చార్జిలో మండల రిపోర్టర్లు కావలెను
పూర్తి వివరాలకు సంప్రదించండి
ఫోన్ నెంబర్స్
9440912389,
9490315559
అఖండ భూమి చీఫ్ ఎడిటర్






AKANDA BHOOMI RNI : APTEL/2022/84042
# అఖండ భూమి
ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక
సంపుటి : 02 సంచిక : 262, చీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, సోమవారం 21-10-2024 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/
Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## బెంగళూరు టెస్టులో పంత్ రికార్డుల మోత...
## ఎంఎస్ ధోనీ, కపిల్ దేవ్‌ల రికార్డులు బద్దలు



టెస్టుల్లో అత్యంత వేగంగా 2,500 పరుగులు అందుకున్న భారత వికెట్ కీపర్‌గా అవతరణ
ఈ జాబితాలో ధోనీ రికార్డును బద్దలుకొట్టిన రిషభ్ పంత్
టెస్టుల్లో అత్యధిక సిక్సర్లు కొట్టిన ఆటగాళ్ల జాబితాలో కపిల్ దేవ్‌ను దాటేసిన స్టార్ బ్యాటర్

## 24 గంటల్లో ఐదు విమానాలకు బాంబు బెదిరింపులు..
## ఒకటి ఫ్రాంక్‌ఫర్ట్‌కు మళ్లింపు




- గత వారం రోజుల్లో 20 విమానాలకు బాంబు బెదిరింపులు
- అన్నీ ఉత్తవేనని తేల్చిన అధికారులు
- ఇలాంటి బెదిరింపులకు దిగేవారిపై కఠిన చర్యలకు సిద్ధమవుతున్న విమానయానశాఖ

## ఏపీలో దారుణం..
## బాలికను మాట్లాడుదామని పిలిచి..



ఈ దారుణం కడప జిల్లా బద్వేల్‌లో చోటు చేసుకుంది
నన్ను ప్రేమించు, లేదంటే చనిపోతా అని విద్యార్థినిని బెదిరించారు
విగ్నేష్ అనే 20 ఏళ్ల యువకుడు చెప్పిన దానికి యువతి అంగీకరించకపోవడంతో ఆమెకు నిప్పంటించినట్లు తెలుస్తోంది

## ఓడిపోయాక బీఆర్ఎస్ వాళ్లు వేరే దేశానికి వెళ్లి బ్రతుకుతారని భావించా: మంత్రి కోమటిరెడ్డి



- బీఆర్ఎస్ వాళ్లు ఇంకా సిగ్గులేకుండా రోడ్ల మీద తిరుగుతున్నారని ఎద్దేవా
- బీఆర్ఎస్ హయాంలో పథకాల పేర్లతో రూ.7 లక్షల కోట్లు దోచుకున్నారని విమర్శ
- కేటీఆర్, హరీశ్ రావుకు రాజకీయాలు చేయడం తెలుసా? అని ఆగ్రహం

## అప్పుడు దోచుకుని..
## ఇప్పుడు విమర్శలా: జగన్‌పై మంత్రి కొల్లు రవీంద్ర ఫైర్



జగన్, వైసీపీ నేతలు విమర్శలు చేయడంపై మంత్రి కొల్లు రవీంద్ర ఆగ్రహం వ్యక్తం
గత ఐదేళ్లలో ఎక్సైజ్ శాఖ ను నిర్వీర్యం చేసింది తమరు కాదా అని ప్రశ్నించారు
పక్క రాష్ట్రాల్లో పోలిస్తే ఏపీలో ఎందుకు అంత ఆదాయం తేడా వచ్చిందన్నారు

అమరావతి : : రాష్ట్రంలో అమలవుతున్న మద్యం విధానంపై వైఎస్ జగన్, వైసీపీ నేతలు విమర్శలు చేయడంపై మంత్రి కొల్లు రవీంద్ర మిగతా..2లో

## జమిలీ చర్చల వేళ బాబు బిగ్ ఆఫర్...
## మోడీ, పవన్ సిద్ధమేనా?

- ఇటీవల చంద్రబాబు సైతం జమిలీ ఎన్నికలకు మద్దతు ప్రకటించారు
- జమ్మూకశ్మీర్ లో పెరిగిన బలం నేపథ్యంలో కేంద్రంలోని ఎన్డీయే సర్కార్
- వచ్చే ఎన్నికల్లోనూ కలిసే వెళ్లాలంటూ చంద్రబాబు ప్రతిపాదించారు
- జమిలీ ఎన్నికల దిశగా అడుగులు వేస్తోంది!
- చంద్రబాబు రానున్న ఎన్నికలకోసం నేతలను సమాయత్తం చేసే పనులకు పూనుకున్నారని అంటున్నారు



ఈ నేపథ్యంలో.. తాజాగా జరిగిన ఎన్డీయే సమావేశం తర్వాత పార్టీ నేతలతో సమావేశమైన చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా.. వచ్చే ఎన్నికల కోసం నేతలంతా సమాయత్తమవ్వాలని సూచించారు! ఇదే సమయంలో... కూటమిలోని మూడు పార్టీల పొత్తులపైనా కీలక వ్యాఖ్యలు చేశారు.

అమరావతి : ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఏపీలో బీజేపీ, జనసేనతో కలిసిన టీడీపీ కూటమి సూపర్ విక్టరీ మిగతా..2లో

# లౌక్యం తెలియని రాజకీయం..
# జగన్ ఒక క్వశ్చన్ మార్క్..!

అధికారంలోకి వచ్చా రా? లేదా? అన్నదే ముఖ్యం ఇదీ నేటి రాజకీయం

కానీ, వైసీపీ అధినేత, మాజీసీఎం జగన్ ఈ విషయాన్ని తెలుసుకోలేక పోతున్నారు

నిజం-అబద్ధం అనే పదాలు రాజకీయ నిఘంటువులో ఉండనే ఉండవు

మరి దీనిని బట్టి ఆయన ఇచ్చిన ఎన్నికల హామీని అబద్ధం అనుకోవాలి!



అమరావతి : రాజకీయాలన్నాక.. స్టయిల్ మార్చాలి. పాలిటిక్స్ అన్నాక.. పట్టు విడుపులు కూడా ఉండాలి. మరీ ము ఖ్యంగా ప్రజలను మెప్పించేందుకు.. ప్రజలను తమవైపు తిప్పుకొనేందుకు లౌక్యం చాలా అవసరం. ముఖ్యం కూడా. - ఏం చెప్పారన్నది కాదు.. మిగతా..2లో

## నిరుద్యోగులకు గుడ్‌న్యూస్.. 16,347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వచ్చేస్తుందోచ్




- నవంబరు 3వ తేదీన మెగా డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది
- ప్రస్తుతం జరుగుతున్న 'టెట్' ఆన్‌లైన్ పరీక్షలు అక్టోబర్ 21వ తేదీతో ముగుస్తాయి
- ప్రస్తుతం జరుగుతున్న 'టెట్' ఆన్‌లైన్ పరీక్షలు అక్టోబర్ 21వ తేదీతో ముగుస్తాయి

## అమరావతి పనుల పునఃప్రారంభం..
## విశాఖను ఆర్థిక రాజధానిగా చేస్తామన్న సీఎం చంద్రబాబు



- సీఆర్డీఏ కార్యాలయం పనుల ద్వారా రాజధాని నిర్మాణం పునఃప్రారంభం
- భవన ప్రాంగణంలో మంత్రి నారాయణతో కలిసి చంద్రబాబు పూజా కార్యక్రమం
- 2017లో రూ.160 కోట్లతో సీఆర్డీఏ ఆఫీస్ నిర్మాణాన్ని ప్రారంభించిన ప్రభుత్వం
- ఈ నెల 16న జరిగిన సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో పనుల ప్రారంభంపై ప్రభుత్వం నిర్ణయం

## మూడు నెలలు మూసీ పక్కనే ఉంటా: రేవంత్ రెడ్డి సవాల్‌కు సిద్ధమేనన్న కేటీఆర్



మూసీ పక్కనే ఉండాలని రేవంత్ రెడ్డి సవాల్ చేశారన్న కేటీఆర్
రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తోంది బ్యూటిఫికేషన్ కాదు... లూటిఫికేషన్ అని వ్యాఖ్య
నాగోల్‌లో మురుగు శుద్ధి కేంద్రాన్ని పరిశీలించిన కేటీఆర్

హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. కేటీఆర్, హరీశ్ రావు మిగతా..2లో

## మూసీ ప్రాజెక్టు ఖర్చెంత..?
## బీఆర్ఎస్, కాంగ్రెస్ చెప్తున్న లెక్కల్లో వాస్తవమెంత..?



అయితే.. ఏకంగా లక్షా 50వేల కోట్లతో ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపడుతున్నారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పలు సందర్భాల్లో ఆరోపించారు. అందులో 50వేల కోట్లు ప్రాజెక్టు కోసం ఖర్చు పెట్టి.. లక్ష కోట్లను ఢిల్లీకి తరలించేందుకు సిద్ధమయ్యారని ఆయన ప్రధాన ఆరోపణ. కేవలం దోచుకో.. దాచుకో అన్నట్లుగానే కాంగ్రెస్ పాలన నడుస్తోందని అంటున్నారు.

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం రాజకీయాలు మూసీ ప్రాజెక్టు చుట్టూరే నడుస్తున్నాయి. మిగతా..2లో

- కేవలం అప్పనంగా దోచుకునేందుకే ఈ ప్రాజెక్టును ముందరేసుకున్నారని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు
- ముఖ్యంగా మూసీ పరిధిలోని నిర్వాసితులను ఖాళీ చేయించేందుకు వ్యతిరేకిస్తోంది
- లక్షా 50వేల కోట్లతో నిర్మించడానికి ఇదేమైనా కాళేశ్వరం ప్రాజెక్టా అని ప్రశ్నించారు
- ముఖ్యమంత్రి మాత్రం ఇప్పటివరకు 141 కోట్లు కేటాయించామని అంటున్నారు
- భవిష్యత్తులో నిర్మాణాలన్నింటికీ ఎన్ని వేల కోట్లు ఖర్చు చేస్తారనేది ఎక్కడా చెప్పలేదు

## గ్రూప్ 1 అభ్యర్థుల ర్యాలీలో తోపులాట.. బండి సంజయ్, ఆ ప్రవీణ్ అరెస్ట్



హైదరాబాద్, : హైదరాబాద్‌లోని లోయర్‌ట్యాంక్ బండ్ దగ్గర తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. గ్రూప్ 1 అభ్యర్థులు చేపట్టిన ర్యాలీలో గందరగోళం చోటు చేసుకుంది. కేంద్రమంత్రి బండి సంజయ్‌తో కలిసి సచివాలయానికి గ్రూప్ 1 అభ్యర్థులు ర్యాలీగా వెళు తుండగా.. ర్యాలీలో పాల్గొనేందుకు బీఆర్ఎస్ నేతలు కూడా వచ్చారు. శ్రీనివాస్‌గౌడ్, %=ా% ప్రవీణ్, దాసోజుకు నిరసన సెగ వెళ్లువెత్తింది. గ్రూప్ 1 అభ్యర్థుల ర్యాలీలోకి బీఆర్ఎస్ నేతలు రావడంతో బీజేపీ నేతలు వారిని అడ్డుకున్నారు. బీఆర్ఎస్, బీజేపీ నేతల మధ్య తోపులాట జరిగింది. బీఆర్ఎస్ నేతలను ఏబీవీపీ కార్యకర్తలు అడ్డుకోవడంతో పరిస్థితి తీవ్ర రూపం దాల్చింది. మిగతా..2లో

## బెంగళూరు టెస్టులో పంత్ రికార్డుల మోత...

# ఎంఎస్ ధోనీ, కపిల్ దేవ్‌ల రికార్డులు బద్దలు

న్యూఢిల్లీ : టెస్ట్ క్రికెట్‌లో పునరాగమనం తర్వాత భారత స్టార్ బ్యాటర్ రిషబ్ పంత్ తన అద్భుత ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. ఇటీవలే బంగ్లాదేశ్‌తో టెస్ట్ సిరీస్‌లో సెంచరీ బాదిన ఈ లెఫ్ట్ హ్యాండర్ ప్రస్తుతం న్యూజిలాండ్‌తో బెంగళూరు వేదికగా జరుగుతున్న తొలి టెస్టులోనూ కదం తొక్కాడు. తొలి ఇన్నింగ్స్‌లో జట్టు కేవలం 46 పరుగులకే ఆలౌట్ అయ్యి... రెండో ఇన్నింగ్స్ లో అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో అత్యంత బాధ్యతాయుతంగా ఆడాడు. భారత రెండో ఇన్నింగ్స్ 83 ఓవర్లు ముగిసే సరికి అతడు 88 పరుగులతో క్రీజులో ఉన్నాడు. సెంచరీ దిశగా దూసుకెళుతున్నాడు. ఈ క్రమంలో పంత్ ఇవాళ (శనివారం) రెండు కీలకమైన రికార్డులు నెలకొల్పాడు.

ధోనీ రికార్డు బద్దలు..

టెస్టుల్లో అత్యంత వేగంగా 2,500 పరుగులు చేసిన భారత వికెట్ కీపర్‌గా రిషబ్ పంత్ చరిత్ర సృష్టించాడు. పంత్ కేవలం 62 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ మైలురాయిని సాధించాడు. పంత్ కంటే ముందు వికెట్ కీపింగ్ దిగ్గజం ఎంఎస్ ధోనీ 69 మ్యాచ్‌ల్లో 2,500 పరుగుల మైలురాయిని చేరుకున్నాడు. ఆ రికార్డును పంత్ చెరిపివేశాడు.

కపిల్ దేవ్‌ను దాటేసిన పంత్

బెంగళూరు టెస్టులో సెంచరీ దిశగా దూసుకెళ్తున్న రిషబ్ పంత్ దిగ్గజ ఆల్ రౌండర్ కపిల్ దేవ్ రికార్డును కూడా బద్దలుకొట్టాడు. టెస్టు క్రికెట్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన భారత ఆటగాళ్ల జాబితాలో కపిల్‌ను వెనక్కినెట్టాడు. బెంగళూరు టెస్టులో నాలుగు సిక్సర్లు బాదడంతో ఆరవ స్థానానికి చేరాడు. కపిల్ దేవ్ 7వ స్థానానికి పడిపోయాడు.

టెస్టుల్లో అత్యధిక సిక్సర్లు కొట్టిన భారత ఆటగాళ్లు వీళ్లే...

1. వీరేంద్ర సెహ్వాగ్ - 90 సిక్సర్లు (178 మ్యాచ్‌లు),2. రోహిత్ శర్మ - 88 సిక్సర్లు (107 మ్యాచ్‌లు),3. ఎంఎస్ ధోనీ - 78 సిక్సర్లు (144 మ్యాచ్‌లు),4. సచిన్ టెండూల్కర్ - 69 సిక్సర్లు (329 మ్యాచ్‌లు),5. రవీంద్ర జడేజా - 66 సిక్సర్లు (108 మ్యాచ్‌లు),6. రిషబ్ పంత్ - 63 సిక్సర్లు ( 62 మ్యాచ్‌లు),7. కపిల్ దేవ్ - 61 సిక్సర్లు (184 మ్యాచ్‌లు).

## 24 గంటల్లో ఐదు విమానాలకు బాంబు బెదిరింపులు..

# ఒకటి ఫ్రాంక్‌ఫర్ట్‌కు మళ్లింపు

న్యూఢిల్లీ : విమానాలకు బాంబు బెదిరింపులు కొనసాగుతున్నాయి. గత 24 గంటల్లో ఏకంగా ఐదు విమానాలకు బెదిరింపు కాల్స్ వచ్చాయి. దీంతో విమానాలను మళ్లించడం, అత్యవసర ల్యాండింగ్ చేయించడం జరిగింది. బాంబు బెదిరింపులు అందుకున్న ఐదు విమానాల్లో మూడు విస్తారా ఇంటర్నేషనల్ ఫ్లైట్స్ ఉన్నాయి. ఈ ఉదయం వీటికి బెదిరింపులు వచ్చాయి. అయితే, ఇవన్నీ ఉత్తిత్తి బెదిరింపులేనని తేలింది. బాంబు బెదిరింపు అందుకున్న ఢిల్లీ-లండన్ విమానాన్ని ఫ్రాంక్‌ఫర్ట్ మళ్లించి అత్యవసరంగా ల్యాండ్ చేశారు. అక్కడ తనిఖీల అనంతరం బాంబు బెదిరింపు ఉత్తదేనని తేలడంతో విమానం తిరిగి బయలుదేరింది. అలాగే, దుబాయ్ నుంచి 189 మంది ప్రయాణికులతో జైపూర్ వెళ్తున్న ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానానికి కూడా ఈమెయిల్ ద్వారా ఇలాంటి బెదిరింపే వచ్చింది. నిన్న బెంగళూరు నుంచి ముంబై వెళ్లాల్సిన ఆకాశ్ ఎయిర్ విమానానికి టేకాఫ్‌కు ముందు ఇలాంటి బెదిరింపే వచ్చింది. కాగా, గత వారం రోజుల్లో ఏకంగా 20 విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. గురువారం ఒక్క రోజే ఐదు బెదిరింపులు వచ్చాయి. అయితే, అన్నీ ఉత్తవేనని తేలడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. 'బాంబ్స్', 'బ్లడ్ విల్ స్ప్రెడ్ ఎవరీవేర్', 'ఎక్స్‌ప్లోజివ్ డివైజెస్', 'దిస్ ఈజ్ నాటే జోక్', 'యు విల్ డై', 'బాంబ్ రఖ్వా దియా హై' అని చెబుతూ నిందితులు బెదిరింపులకు దిగుతున్నారు. ఇలాంటి కేసులోనే ముంబైకి చెందిన 17 ఏళ్ల కుర్రాడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఇలాంటి కాల్స్ చేసే వారిపై కఠిన చర్యలకు పౌర విమానయానశాఖ సిద్ధమవుతోంది.

# ఏపీలో దారుణం..

# బాలికను మాట్లాడుదామని పిలిచి..

అమరావతి : ప్రేమ పేరుతో మరో మృగాడు రెచ్చిపోయాడు. ప్రేమిస్తావా.. చంపేయమంటావా అంటూ యువతికి అల్టిమేటం జారీ చేశాడు. ఆ విద్యార్థి నుంచి ఎలాంటి రిప్లై రాకపోవడంతో ఏకంగా చున్నికి నిప్పంటించి యువతిపై వేసినట్లు తెలుస్తోంది. ఈ దారుణం కడప జిల్లా బద్వేల్‌లో చోటు చేసుకుంది. నన్ను ప్రేమించు, లేదంటే చనిపోతా అని విద్యార్దినిని బెదిరించారు విగ్నేష్ అనే 20 ఏళ్ల యువకుడు.. ఈ క్రమంలో ఆ బాలికను సెంచరీ ఫ్లై ఉడ్ సమీపంలోని నిర్మానుష్య ప్రాంతానికి పిలిపించాడు. అతను చెప్పిన దానికి యువతి అంగీకరించకపోవడంతో ఆమెకు నిప్పంటించినట్లు తెలుస్తోంది. శనివారం మధ్యాహ్నం వేళ.. హైవే 67పై కొనఊపిరితో యువతి కొట్టుమిట్టాడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. హుటాహుటిన స్పాట్‌కు చేరుకున్న పోలీసులు చికిత్స కోసం ఆమెను 108 వాహనంలో బాలికను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బద్వేల్ రామాంజనేయ నగర్‌కు చెందిన యువతి ఓ ప్రైవేట్ కాలేజీలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతోంది. అయితే.. ఈ ఘటనకు ప్రేమ వ్యవహారమే కారణంగా పేర్కొంటున్నారు. ముందు యువతిని మాట్లాడాలని పిలిచి.. ఆ తర్వాత చున్నీకి నిప్పంటించినట్లు సమాచారం.. తనను ప్రేమించకపోతే.. చంపుతానంటూ బెదిరించినట్లు పేర్కొంటున్నారు. ప్రస్తుతం బాధితురాలికి బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు.. దర్యాప్తును ప్రారంభించారు..

# ఓడిపోయాక బీఆర్ఎస్ వాళ్లు వేరే దేశానికి వెళ్లి బ్రతుకుతారని భావించా: మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్ : అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత బీఆర్ఎస్ వాళ్లు వేరే దేశానికి వెళ్లి బ్రతుకుతారని భావించానని... కానీ సిగ్గు లేకుండా ఇంకా రోడ్ల మీద తిరుగుతున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్రవ్యాఖ్యలు చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ ఇలా వివిధ పథకాల పేర్లతో రూ.7 లక్షల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. వంద అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చామని కేటీఆర్ విమర్శలు చేస్తున్నారని, కానీ మేం చేసేదే చెప్పామన్నారు. "అరె పిచ్చి కేటీఆర్... మీలాగా అమలు చేయలేని హామీలు మేం ఇవ్వలేదు. ఎంత కష్టమైనా నెల మొదటి రోజే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నాం" అన్నారు. "కేటీఆర్, హరీశ్ రావుకు ఏం పుట్టింది... మీకు రాజకీయాలు చేయడం తెలుసా?" అని కోమటిరెడ్డి ప్రశ్నించారు. నల్గొండలో అనారోగ్యం బారినపడిన వారు చాలామంది ఉన్నారని, ఎన్నో వ్యాధులతో ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు ఫ్లోరైడ్, మరోవైపు కోటిన్నర మంది వాడిన నీరు నల్గొండలో పారుతోందన్నారు. మురుగు శుద్ధి కేంద్రాలతో సమస్య పూర్తిగా పరిష్కారం కాదన్నారు. నగరానికి స్వచ్ఛమైన నీరు అందించాలని వ్యాఖ్యానించారు. ఫ్లోరైడ్‌కు శాశ్వత పరిష్కారం ఎస్ఎల్‌బీసీయే అన్నారు. ఎస్ఎల్‌బీసీ, మూసీ జల శుద్ధీకరణ అంశాల్లో సీఎం రేవంత్ రెడ్డిని ఆయన అభినందించారు. కేసీఆర్ కొడుకు అంటే అందరూ గుర్తు పడతారని, కానీ కేటీఆర్ అంటే ఆయనను ఎవరూ గుర్తు పట్టరని ఎద్దేవా చేశారు. అధికారం కోల్పోయినప్పటికీ కేటీఆర్‌కు అహం తగ్గలేదని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో అన్ని దేశాలు తిరిగి పెద్ద ఎత్తున డబ్బులు సంపాదించారన్నారు. నల్గొండ జిల్లాకు చెందిన మంత్రులు కేటీఆర్ రెచ్చగొడితే రెచ్చిపోరని, తమకు స్వతహాగా పౌరుషం ఉందన్నారు.

# అప్పుడు దోచుకుని.. ఇప్పుడు విమర్శలా : జగన్‌పై మంత్రి కొల్లు రవీంద్ర ఫైర్

మొదటి పేజి తరువాయి



ఆగ్రహం వ్యక్తం చేశారు.గన్ హయాంలో మద్యం, ఇసుక పై వచ్చిన ఆదాయాన్ని దోచుకుని ఇప్పుడు సక్రమంగా అమలువుతున్న విధానాలపై విమర్శలు చేయడం హాస్యాస్పదమని ఆయన కౌంటర్ ఇచ్చారు. గత ఐదేళ్లలో ఎక్సైజ్ శాఖ ను నిర్వీర్యం చేసింది తమరు కాదా అని ప్రశ్నించారు. సెబ్ పేరుతో అక్రమ మద్యం వ్యాపారం చేయలేదా అని నిలదీశారు. మద్యం తయారీ నుంచి రిటైల్ అమ్మకాల వరకూ అన్ని వ్యవస్థలను తమరు గుప్పిట్లో పెట్టుకోలేదా అని వ్యాఖ్యానించారు. జగన్ అమ్మిన కల్తీ మద్యం తాగి రాష్ట్రంలో 50 లక్షల మంది కిడ్నీ, లివర్ సమస్యలతో బాధపడుతున్నారని కొల్లు రవీంద్ర ఆరోపించారు. ప్రభుత్వ మద్యం షాపుల్లో వేలాది ఎమ్మార్పీ ఉల్లంఘనలు జరిగాయని, వాటిపై ఏం సమాధానం చెబుతారని మంత్రి కొల్లు రవీంద్ర ప్రశ్నించారు. 2019-24 మధ్య భారీగా మద్యం రవాణా కేసులు నమోదు కాలేదా అని నిలదీశారు. పక్క రాష్ట్రాల్లో పోలిస్తే ఏపీలో ఎందుకు అంత ఆదాయం తేడా వచ్చిందన్నారు. ఇందుకు తమరు సమాధానం చెబుతారా అని వ్యాఖ్యానించారు. పొరుగు రాష్ట్రాల్లో ఉన్న, దేశ వ్యాప్తంగా ఉన్న మద్యం బ్రాండ్లను ఏపీలో అందుబాటులో ఉంచామని కొల్లు రవీంద్ర తెలిపారు. రూ.99కే క్వార్టర్ మద్యాన్ని త్వరలోనే అందిస్తామని, అందుకు ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నం చేస్తోందని స్పష్టం చేశారు. రిటైర్డ్ జడ్జితో టెండర్ కమిటీ వేసి మద్యం ధరలను నిర్ణయిస్తామని తెలిపారు. నీతులు చెప్పడం మాని... గత ఐదేళ్లలో జరిగిన మద్యం అక్రమాలపై చర్చకు సిద్ధం కావాలని జగన్‌కు కొల్లు రవీంద్ర సవాల్ విసిరారు.

# జమిలీ చర్చల వేళ బాబు బిగ్ ఆఫర్... మోడీ, పవన్ సిద్ధమేనా?

మొదటి పేజి తరువాయి



సాధించిన సంగతి తెలిసిందే. గతంలో ఎన్నడూ లేని స్థాయిలో సీట్లు దక్కించుకుంది. అయితే... ఈ సమయంలో జమిలీ ఎన్నికల దిశగా కేంద్రం అడుగులు వేస్తోందనే చర్చ తెరపైకి వచ్చింది. ఈ సమయంలో చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు! / అవును... హర్యానా ఎన్నికల్లో ఘన విజయం.. జమ్మూకశ్మీర్ లో పెరిగిన బలం నేపథ్యంలో కేంద్రంలోని ఎన్డీయే సర్కార్.. జమిలీ ఎన్నికల దిశగా అడుగులు వేస్తోంది! ఇటీవల చంద్రబాబు సైతం జమిలీ ఎన్నికలకు మద్దతు ప్రకటించారు. దేశంలో ఒకేసారి ఎన్నికలు జరిగిపోతే.. అభివృద్ధికి ఆటంకం ఉండదని అన్నారు. దీంతో.. త్వరలో జమిలీ ఎన్నికలు అనే చర్చ బలపడింది. ఈ నేపథ్యంలో.. తాజాగా జరిగిన ఎన్డీయే సమావేశం తర్వాత పార్టీ నేతలతో సమావేశమైన చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా.. వచ్చే ఎన్నికల కోసం నేతలంతా సమాయత్తమవ్వాలని సూచించారు! ఇదే సమయంలో... కూటమిలోని మూడు పార్టీల పొత్తులపైనా కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు ఇవి హాట్ టాపిక్ గా మారాయి. అవును... సార్వత్రిక ఎన్నికలు జరిగి నాలున్నర నెలలు మాత్రమే అయిన నేపథ్యంలో.. జమిలీ ఎన్నికల చర్చ వేళ.. చంద్రబాబు రానున్న ఎన్నికలకోసం నేతలను సమాయత్తం చేసే పనులకు పూనుకున్నారని అంటున్నారు. ఈ సమయంలో... కూటమి ఐక్యత గురించి ప్రస్థావించిన ఆయన.. మూడు పార్టీల కేడర్ కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు. కూటమిలో మూడు పార్టీల పొత్తు కొనసాగాలని ఈ సందర్భంగా చంద్రబాబు ఆకాంక్షించారు. వచ్చే ఎన్నికల్లోనూ కలిసే వెళ్లాలంటూ చంద్రబాబు ప్రతిపాదించారు. ఇదే సమయంలో... మిత్రపక్షాలను కలుపుకొని వెళ్లాలంటూ పార్టీ నేతలకు సూచించారు. కూటమిగా ఉంటేనే బలం ఉంటుందని తేల్చి చెప్పారు! ఆ సంగతి అలా ఉంటే... కూటమి ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా ఉన్న పవన్ కల్యాణ్.. బాబు కేబినెట్ లో పలుశాఖలకు మంత్రిగానూ ఉన్నారు. ఇదే క్రమంలో... పరిపాలనా వ్యవహారాల్లో చంద్రబాబే తనకు స్ఫూర్తి, ఆదర్శం అని చెబుతున్నారు. దీంతో... రానున్న ఎన్నికల్లోనూ ఏపీలో కూటమిగానే పోటీ చేసే అవకాశాలున్నాయని అంటున్నారు. ఏది ఏమైనా... రానున్న ఎన్నికల్లోనూ కలిసే ముందుకు వెళ్లాలంటూ చంద్రబాబు ఇచ్చింది ఏపీలో జనసేన, బీజేపీలకు బిగ్ ఆఫరే అని అంటున్నారు పరిశీలకులు! బాబు ఇచ్చిన ఆఫర్ ను బ్లైండ్ గా ఫాలో అయిపోతే చాలని కార్యకర్తలు చెబుతున్నారని అంటున్నారు!

# లౌక్యం తెలియని రాజకీయం.. జగన్ ఒక క్వశ్చన్ మార్క్..!

మొదటి పేజి తరువాయి



ఎలాంటి హామీలు ఇచ్చారన్నది కాదు.. అధికారంలోకి వచ్చారా? లేదా? అన్నదే ముఖ్యం - - ఇదీ నేటి రాజకీయం. కేంద్రం నుంచి రాష్ట్రాల వరకు.. అన్నిప్రభుత్వాల పరిస్థితి కూడా ఇలానే ఉంది. ఈ లౌక్యానికి ఎవరూ అతీతులు కారు. రాజకీ యాల్లో అన్నీచెప్పినట్టు జరగవు! ఇది కామన్ ఫ్యాక్టర్. కానీ, వైసీపీ అధినేత, మాజీసీఎం జగన్ ఈ విషయాన్ని తెలుసుకోలేక పోతున్నారు. ఇంకా తాను పట్టిన కుందేటికి మూడు కాళ్లే అన్నట్టుగా వ్యవహరి స్తున్నారు. -- నేను అబద్ధాలు చెప్పను. అవసరమైతే.. మళ్లీ ఓడిపోతా. ఇంకా ప్రతిపక్షంలోనే కూర్చుంటా - అని జగన్ చేసిన వ్యాఖ్యలు.. ఆయనో క్వశ్చన్ మార్క్. ఎవరికీ అర్థం కాదు! అన్న మాటను మరోసారి నిరూపిస్తోంది. రాజకీయాలలో అబద్ధాలు ఉంటాయని.. జగన్ ఎలా అనుకుంటు న్నారో ఆయనకే తెలియాలి. అసలు రాజకీయాల్లో ఉండేది - లౌక్యం - మాత్రమే. నిజం-అబద్ధం అనే పదాలు రాజకీయ నిఘంటువులో ఉండనే ఉండవు. అవసరం - అవకాశం అనే రెండు పట్టాలపై ప్రయాణించే రాజకీయ రైలు.. లౌక్యంగానే ముందుకు సాగుతుంది తప్ప.. - అబద్ధాలు-నిజాలు - అనే సిగ్నళ్లు వేసుకుని.. తనను తాను నియంత్రించు కునే ప్రయత్నం చేయదు. ఈ విషయాన్ని జగన్ గ్రహించాలి. ఓకే.. ఒక వేళ.. ఆయన చెబుతున్నట్టు చంద్రబాబు అలివికాని హామీలు ఇచ్చారని... ఇవన్నీ అబద్ధాలని అనుకుందాం. మరి 2019-24 మధ్య జగన్ చేసింది కూడా - అబద్ధాల - రాజకీయమే కదా! మద్య నిషేధం చేస్తామని హామీ ఇచ్చారు. ఏటా మద్యం షాపులను తగ్గిస్తామన్నారు. ఈ రెండు విషయాల ను చూస్తే.. మద్యాన్ని తాగకుండా.. నియంత్రించడం అనేది ప్రభుత్వం చేతిలో లేదని అనుకుందాం. ఎందుకంటే తాగేవాడు ఏదో ఒక రూపంలో ఎక్కడోచోట నుంచి తెచ్చుకుని తాగుతాడు. దీనిని చంద్రబాబై నా.. పవనైనా.. జగనైనా మాన్పించలేరు. కానీ, జగనే చెప్పినట్టు.. మద్యం షాపులను తగ్గించవచ్చుకదా? పైగా షాపులన్నీ.. సర్కారు చేతిలోనే ఉన్నాయి. ఎందు కింత వివరణ ఇచ్చు కోవాల్సి వచ్చింది.. కానీ.. ఆయన తొలి ఏడాది 22 శాతం షాపులు తగ్గించారు. ఆ తర్వాత నాలుగేళ్లు వదిలేశారు. మరి దీనిని బట్టి ఆయన ఇచ్చిన ఎన్నికల హామీని అబద్ధం అనుకోవా లి! ఇక, 22 మంది ఎంపీలు ఉన్నా.. హోదా తీసుకురాలేక పోయారు.. దీనిని కూడా అబద్ధమనే అనుకోవాలి. ఇది జగన్ కాన్సెప్టులో చూస్తే.. అలానే అనిపిస్తుంది. కానీ, రాజకీయ కోణంలో చూస్తే.. లౌక్యమనే అనాలి. కాబట్టి.. ఇప్పటికైనా.. జగన్ లౌక్యంగా అడుగులు వేయాలి. ఏది ఎప్పటికి అవసరమో.. అప్పటికి మాట్లాడి.. అధికారం దక్కించుకునేలా ఉండాలే తప్ప.. మడి కట్టుకుని కూర్చుంటానంటే.. పార్టీకే నష్టం!!

# నిరుద్యోగులకు గుడ్‌న్యూస్.. 16,347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వచ్చేస్తుందోచ్

అమరావతి, : ఆంధ్రప్రదేశ్ మెగా డీఎస్సీ 2024 నోటిఫికేషన్ మరో 10 రోజుల్లో వచ్చేస్తుంది. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న నిరుద్యోగుల నిరీక్షణకు ఎట్టకేలకు తెర పడనుంది. నవంబరు 3వ తేదీన మెగా డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ డీఎస్సీ ప్రకటన ద్వారా మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయనున్నట్లు ఇప్పటికే కూటమి సర్కార్ ప్రకటించింది కూడా. ప్రస్తుతం జరుగుతున్న 'టెట్' ఆన్‌లైన్ పరీక్షలు అక్టోబర్ 21వ తేదీతో ముగుస్తాయి. అనంతరం టెట్ ఫలితాలను నవంబరు 2న ప్రకటిస్తారు. మెగా డీఎస్సీలో సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులు 6,371, స్కూల్ అసిస్టెంట్ టీచర్ పోస్టులు 7,725, ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్ పోస్టులు1,781, పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్స్ పోస్టులు 286, ప్రిన్సిపాల్ పోస్టులు 52, వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులు 132 వరకు ఉన్నాయి. ఇక ఇప్పటికే టెట్‌లో మంచి స్కోర్ సాధించిన అభ్యర్థులు సమయం వృద్ధా చేసుకోకుండా డీఎస్సీ ప్రిపరేషన్ ప్రారంభించారు. అధికమంది డీఎస్సీ కోచింగ్ తీసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఇక వేలకు వేలు చెల్లించి కోచింగ్ తీసుకోలేని వారు ఇంటి వద్దనే సొంత ప్రిపరేషన్ ప్రారంభించారు. డీఎస్సీ పరీక్షకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇచ్చేందుకు సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖల ద్వారా ప్రభుత్వం ముందుకొచ్చింది. ఈ శిక్షణకు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులను మాత్రమే ఎంపిక చేస్తారు. ఎంపికైన అభ్యర్థులకు ఉచిత బోధన, ఉచిత భోజనం, వసతి సౌకర్యాలతోపాటు స్టడీ మెటీరియల్ కూడా ప్రభుత్వం కల్పించనుంది. అనుభవజ్ఞులైన బోధనా సిబ్బందితో ఆయా జిల్లాల్లో మూడు నెలల పాటు ఈ శిక్షణా తరగతులు నిర్వహించనున్నారు. ఆసక్తి కలిగిన వారు ఈ కింది లింక్‌పై క్లిక్ చేసి, దరఖాస్తు చేసుకోవచ్చు. ఆన్‌లైన్ దరఖాస్తులకు అక్టోబర్ 21 చివరి తేదీగా నిర్ణయించారు.

**ఏపీ డీఎస్సీ ఉచిత కోచింగ్‌కు జ్ఞానభూమి వెబ్‌పోర్టల్ అప్లికేషన్ కోసం ఇక్కడ క్లిక్ చేయండి.**

వెబ్‌సైట్లో టెట్ ప్రిలిమినరీ 'కీ'.. :- అక్టోబర్ 3 నుంచి 18వ తేదీ వరకు నిర్వహించిన ఏపీ టెట్ జులై 2024 పరీక్షల ప్రశ్నపత్రాలు, ప్రిలిమినరీ 'కీ'లతోపాటు రెస్పాన్స్ షీట్లను పాఠశాల విద్యాశాఖ విడుదల చేసింది. పేపర్ 1ఏ, 1బి పరీక్ష ప్రిలిమినరీ 'కీ'లపై అభ్యంతరాలను అక్టోబర్ 21వ తేదీలోగా ఆన్‌లైన్‌లో తెలియజేయాలి. మిగిలిన పరీక్షలకు సంబంధించిన క్వశ్చన్ పేపర్లు, ఆన్సర్ 'కీ'లు పరీక్ష జరిగిన తర్వాతి రోజుల్లో విడుదల కానున్నాయి. ఆన్‌లైన్‌లో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ) పద్ధతిలో జరుగుతున్న ఈ పరీక్షలు 21వ తేదీతో ముగుస్తున్నాయి. అక్టోబర్ 27న తుది 'కీ' విడుదల చేసి, నవంబర్ 2న ఫలితాలు ప్రకటించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# మూసీ ప్రాజెక్టు ఖర్చెంత..? బీఆర్ఎస్, కాంగ్రెస్ చెప్తున్న లెక్కల్లో వాస్తవమెంత..?

మొదటి పేజి తరువాయి

మూసీ సుందరీకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించగా.. బీఆర్ఎస్ ముందు నుంచీ అడ్డుపడుతోంది. ముఖ్యంగా మూసీ పరిధిలోని నిర్వాసితులను ఖాళీ చేయించేందుకు వ్యతిరేకిస్తోంది. మూసీ సుందరీకరణతో ఎవరికి ఉపయోగం అంటూ నిలదీస్తోంది. కేవలం అప్పనంగా దోచుకునేందుకే ఈ ప్రాజెక్టును ముందరేసుకున్నారని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. / రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి అప్పనంగా రాష్ట్రం నుంచి సొమ్మును దోచుకొని ఢిల్లీకి సూటుకేసులు తరలిస్తున్నారని బీఆర్ఎస్ లీడర్లు ఆరోపిస్తున్నారు. అందుకే మూసీ ప్రాజెక్టుతో పెద్ద ఎత్తున దోపిడీ కోసమే ఈ సుందరీకరణ పనులు మొదలు పెడుతున్నారని అంటున్నారు. అయితే.. ఏకంగా లక్షా 50వేల కోట్లతో ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపడుతున్నారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పలు సందర్భాల్లో ఆరోపించారు. అందులో 50వేల కోట్లు ప్రాజెక్టు కోసం ఖర్చు పెట్టి.. లక్ష కోట్లను ఢిల్లీకి తరలించేందుకు సిద్ధమయ్యారని ఆయన ప్రధాన ఆరోపణ. కేవలం దోచుకో.. దాచుకో అన్నట్లుగానే కాంగ్రెస్ పాలన నడుస్తోందని అంటున్నారు. దీనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బదులిచ్చారు. బీఆర్ఎస్ ఆరోపణలను ఆయన ఖండించారు. లక్షా 50వేల కోట్లతో నిర్మించడానికి ఇదేమైనా కాళేశ్వరం ప్రాజెక్టా అని ప్రశ్నించారు. దోచుకునే అలవాటు మీదని.. ప్రజలకు మంచి చేసే అలవాటు తమదని చెప్పుకొచ్చారు. డిటైల్డ్ రిపోర్ట్ తయారు చేసేందుకు 5 కంపెనీలకు సంబంధించిని కన్సార్టియానికి పనులు అప్పగించినట్లు తెలిపారు. అందుకు రూ.141 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. మురీసీ సుందరీకరణ కాదని.. పునరుజ్జీవం అని వ్యాఖ్యలు చేశారు. ఇప్పటివరకు తాము కేవలం 141 కోట్లు కేటాయిస్తే.. ఈ లక్షా 50వేల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయో బీఆర్ఎస్ లెక్కలు చెప్పాలని సవాల్ విసిరారు. అయితే.. ఇరుపార్టీల సవాళ్లు, ప్రతిసవాల్ల నేపథ్యంలో ఇప్పుడు ప్రజల్లోనూ కొత్త కన్ఫ్యూజన్ మొదలైంది. అసలు మూసీ ప్రాజెక్టు సుందరీకరణ చేపడుతున్నారు సరే.. దానికి ఎంత ఖర్చు చేస్తారనేది క్లారిటీ లేకుండా పోయింది. బీఆర్ఎస్ పార్టీ ఏమో లక్షా 50వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చెబుతోంది. కానీ.. ముఖ్యమంత్రి మాత్రం ఇప్పటివరకు 141 కోట్లు కేటాయించామని అంటున్నారు. ఇప్పటివరకు 141 కోట్లు కేటాయిస్తే.. భవిష్యత్తులో నిర్మాణాలన్నింటికీ ఎన్ని వేల కోట్లు ఖర్చు చేస్తారనేది ఎక్కడా చెప్పలేదు. దాంతో అసలు ఈ ప్రాజెక్టు వ్యయం ఎంత..? అనే విషయంపై స్పష్టత లేకుండా పోయింది. మొత్తానికి ఖర్చు విషయంలో మాత్రం బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మధ్య మాత్రం రోజూ మాటల తూటాలైతే పేలుతున్నాయి. అసలు బీఆర్ఎస్ చెబుతున్న లెక్కలు కరెక్టా.. ప్రభుత్వం చెబుతున్న లెక్కలు వాస్తవమా అనేది తేల్చుకోలేకపోతున్నారు. మొత్తానికి మూసీ ప్రాజెక్టు ఖర్చు అంశం చివరకు రేవంత్, కేటీఆర్ సవాళ్లు చేసుకునే స్థాయికి చేరింది. డిటైల్డ్ రిపోర్టు వచ్చాకే ఖర్చుపై ప్రభుత్వం క్లారిటీ ఇస్తుందా అనేది చూడాలి మరి.

# అమరావతి పనుల పునఃప్రారంభం.. విశాఖను ఆర్థిక రాజధానిగా చేస్తామన్న సీఎం చంద్రబాబు

అమరావతి : రాజధాని అమరావతి నిర్మాణ పనులను సీఎం చంద్రబాబు పునఃప్రారంభించారు. తుళ్లూరు మండలం లింగాయపాలెం-ఉద్దండరాయునిపాలెం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. భవన ప్రాంగణంలో మంత్రి నారాయణతో కలిసి చంద్రబాబు పూజా కార్యక్రమం నిర్వహించారు. సీఆర్‌డీఏ కార్యాలయం పనుల ద్వారా రాజధాని నిర్మాణాన్ని కూటమి ప్రభుత్వం పునఃప్రారంభించింది. రూ.160 కోట్లతో నాడు ఏడు అంతస్తుల్లో కార్యాలయ పనులను సీఆర్డీఏ చేపట్టింది. ఈ నెల 16న జరిగిన సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో పనుల ప్రారంభంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సీఆర్డీఏ ప్రాజెక్ట్ ఆఫీస్ నిర్మాణాన్ని 2017లో ప్రారంభించింది. మొత్తం 3.62 ఎకరాల విస్తీర్ణంలో జీ ప్లస్ 7 భవనాన్ని 2,42,481 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించనుంది. భవనం నిర్మాణం కోసం ఇప్పటివరకూ రూ.61.48 కోట్ల ఖర్చుపెట్టింది. ఆర్కిటెక్చరల్ ఫినిషింగ్స్, ఇంటీరియర్స్, ఎలక్ట్రికల్, మెకానికల్ సిస్టమ్స్, ఇతర వర్క్స్ ఇంకా పూర్తి కావాల్సి ఉన్నాయి. బ్యాలెన్స్ పనుల పూర్తికి రూ.160 కోట్లు ఖర్చు అవుతుందని సీఎం తెలిపారు. నాలుగు నెలల్లో పనులు పూర్తి చేస్తామని అన్నారు. రాష్ట్రానికి మధ్యలో ఉండే ప్రాంతం అమరావతి అని చంద్రబాబు అన్నారు. ఒక రాష్ట్రం.. ఒకే రాజధాని అని మరోసారి సీఎం తెలిపారు. ఇక వైజాగ్‌ను ఆర్థిక రాజధానిగా చేస్తామన్నారు. అలాగే కర్నూల్‌లో హైకోర్టు బెంచ్, పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని చంద్రబాబు చెప్పుకొచ్చారు.

## మూడు నెలలు మూసీ పక్కనే ఉంటా: రేవంత్ రెడ్డి సవాల్‌కు సిద్ధమేనన్న కేటీఆర్

మొదటి పేజి తరువాయి

మూడు నెలల పాటు మూసీ పరీవాహక ప్రాంతంలో ఉండాలని, అక్కడ ఉంటే కనుక వారు చెప్పినట్లు తాను నడుచుకుంటానని సీఎం ఇటీవల అన్నారు. ఈ సవాల్‌ను కేటీఆర్ స్వీకరించారు. మూసీ పక్కన మూడు నెలలు ఉండేందుకు తాము సిద్ధమన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తోంది బ్యూటిఫికేషన్ కాదని... లూటిఫికేషన్ అని అన్నారు. నాగోల్‌లోని మురుగు శుద్ధి కేంద్రాన్ని మాజీ మంత్రులు, జీహెచ్ఎంసీ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి కేటీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నాడు రూ.386 కోట్లతో కేసీఆర్ ప్రభుత్వం 31 మురుగు శుద్ధి కేంద్రాలను నిర్మించేందుకు సిద్ధమైందన్నారు. వారసత్వ సంపదలను కాపాడుతూనే అభివృద్ధి చేయవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుందని పేర్కొన్నారు. రూ.545 కోట్లతో 15 బ్రిడ్జిలు నిర్మించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు.మూసీ నిర్వాసితులకు ఇస్తున్న ఇళ్లు కూడా కేసీఆర్ నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లే అన్నారు. మూసీ పక్కన మూడు నెలల పాటు ఉండాలని తనకు రేవంత్ రెడ్డి సవాల్ విసిరారని, ఆయన సవాల్‌కు తాను సిద్ధమే అన్నారు. దమ్ముంటే మూసీ నది లోతు పెంచి... కోల్‌కతా వంటి నగర నిర్మాణం చేయాలన్నారు. మూసీ బాధితులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని, వారి తరఫున న్యాయపోరాటం చేస్తామన్నారు.

## గ్రూప్ 1 అభ్యర్థుల ర్యాలీలో తోపులాట.. బండి సంజయ్, ఆ ప్రవీణ్ అరెస్ట్

మొదటి పేజి తరువాయి

దీంతో గ్రూప్-1 అభ్యర్థుల ర్యాలీ రెండుగా చీలిపోలింది. కేంద్ర మంత్రి బండి సంజయ్ హైదరాబాద్‌లోని అశోక్‌నగర్ చౌరస్తాకు వెళ్లారు. గ్రూప్-1 అభ్యర్థులతో మాట్లాడి వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం చలో సచివాలయానికి పిలుపునిచ్చారు. గ్రూప్-1 అభ్యర్థులతో కలిసి సచివాలయం వైపు ర్యాలీగా బయలుదేరారు. వీరి ర్యాలీని పోలీసులు అడ్డుకున్నారు. సచివాలయానికి వెళ్లి సీఎంను కలుస్తానని స్పష్టం చేసిన బండి సంజయ్ పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం పోలీసులు తప్పుకోవడంతో ర్యాలీగా సెక్రటేరియట్ వైపునకు కదిలారు బండి సంజయ్. 'ప్రభుత్వం మానవత్వంతో ఆలోచించాలని, జీవో 29ను రద్దు చేయాలని' బండిసంజయ్ డిమాండ్ చేశారు. 29 జీవో ఎందుకు తీసుకొచ్చారు? రిజర్వేషన్ల వ్యవస్థను రద్దు చేయదలుచుకున్నారా? అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రేవంత్ పాలన నిజాంను తలపిస్తోంది. ప్రభుత్వం మొండిపట్టు వీడాలి. గ్రూప్ 1 అభ్యర్థులపై పోలీసుల లాఠీచార్జ్ సరికాదు. కోర్టును కూడా ప్రభుత్వం తప్పుదోవ పట్టిస్తోంది. హైకోర్టు తీర్పును గౌరవించాల్సిందేనని ఆయన ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. దీంతో సచివాలయానికి ర్యాలీగా వెళ్తున్న బండి సంజయ్‌ని మళ్లీ లోయర్ ట్యాంక్ బండ్ వద్ద మళ్లీ పోలీసులు అడ్డుకుని, ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఆయనను కారులో ఎక్కించుకుని పోలీసులు తీసుకెళ్లారు. దీంతో పోలీసుల వాహనాన్ని గ్రూప్-1 అభ్యర్థులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు, గ్రూప్-1 అభ్యర్థుల మధ్య తోపులాట జరిగింది. గ్రూప్-1 అభ్యర్థులను పోలీసులు చెదరగొట్టారు. మరోవైపు తెలుగు తల్లి ఫ్లైఓవర్ దగ్గర బీఆర్ఎస్ నేతలను వరుసగా పోలీసులు అరెస్ట్ చేశారు. 29 జీవోను రద్దు చేసి తీరాలని శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఏ పార్టీతో సంబంధం లేదు. 'రాజకీయాలు కాదు, విద్యార్థుల భవిష్యత్ చూడాలని అన్నారు. విద్యార్థుల పక్షాన అన్ని పార్టీలు పోరాటం చేస్తాయన్నారు. ప్రభుత్వం విద్యార్థులతో వెంటనే చర్చించాలని' శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని ఇందిరాపార్క్ దగ్గర ఉద్రిక్తత నెలకొంది. గ్రూప్-1 అభ్యర్థుల ఆందోళనలతో హైదరాబాద్ అట్టుడుకింది. అశోక్‌నగర్ టు లోయర్ ట్యాంక్‌బండ్ ర్యాలీలతో బీజేపీ, బీఆర్ఎస్ నేతలు హోరెత్తించారు. కేంద్రమంత్రి బండి సంజయ్‌ని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. అనంతరం బీఆర్ఎస్ నేతలు శ్రీనివాస్‌గౌడ్, శ్రవణ్, ఆర్ఎస్ ప్రవీణ్‌లను కూడా అరెస్ట్ చేశారు. ఇక గ్రూప్ 1 అభ్యర్థుల మెరుపు ధర్నాతో లోయర్ ట్యాంక్‌బండ్, తెలుగు తల్లి ఫ్లైఓవర్ దద్దరిల్లింది. గ్రూప్ వన్ అభ్యర్థులకు మద్దతుగా వెళ్లిన కేంద్రమంత్రి బండి సంజయ్‌ని.. బీఆర్ఎస్ నేతలు శ్రీనివాస్ గౌడ్, శ్రవణ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

# చొప్పెల్ల గ్రామంలో మహా అన్న సమారాధన



**ఆలమూరు అక్టోబర్ 20 (అఖండభూమి):** ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామంలో శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి గుడి సెంటర్లో గత 37 సంవత్సరాలుగా భక్తుల సహాయ సహకారాలతో వైభవంగా శ్రీ శారదా దేవి అమ్మవారి శరన్నవరాత్రులు నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం కూడా కన్నుల పండుగగా నవరాత్రి మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు రోజుకొక అవతారంలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చి విశేష పూజలు అందుకున్న శ్రీ శారదా దేవి అమ్మవారు. అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు అనంతరం నిన్న ఆదివారం అమ్మవారి మహా అన్న సమారాధనను ఉత్సవ కమిటీ వారు అతి భారీగా జరిపినారు. ఈ అన్నసంతర్పణ కార్యక్రమంలో డిస్పోజ్ బుల్ ప్లేట్స్, ఫుడ్ ఐటెమ్స్, ఐస్ క్రీమ్ తో సహా అన్నింటిని దాతల సహకారంతో స్పాన్సర్ చెయ్యడం గొప్ప విశేషంగా చెప్పవచ్చు. ఈ మహా అన్నసమారాధన అత్యంత ఘనంగా జరిగినది. ఈ మహా అన్న సమారాధన కార్యక్రమానికి చొప్పెల్ల గ్రామస్థులు, చుట్టు ప్రక్కల గ్రామల ప్రజలు సుమారుగా ఆరు వేల మందికి పైగా అధిక సంఖ్యలో భక్తులు, ప్రజలు హాజరై అమ్మవారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అధిక ఖర్చుతో కూడుకున్న ఈ మహాన్నాదాన కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన దాతలకు ఉత్సవ కమిటీ వారు ధన్యవాదములు తెలిపారు.

# మండపల్లిలో పిడుగు పడి 15 పశువులు మేక మృతి

## ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్న గిరిజనులు



**కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి )అక్టోబర్ 20:** అకస్మాత్తుగా కురిసిన భారీ వర్షానికి పిడుగులు పడి 15 పశువులు మేక మృత్యువాత పడిన సంఘటన మండలంలో యూ.చీడి పాలెం పంచాయతీ మండపల్లి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. పశువులు మేపేందుకు అటవీ ప్రాంతానికి గిరిజన రైతులు తీసుకెళ్లారు. దీంతో ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో అకస్మాత్తుగా భారీ వర్షంతో పడడంతో పశువులన్నీ ఒకే చెట్టు కింద రావడంతో అదే సమయంలో పిడుగు పడడంతో పశువులన్నీ మృత్యువాత పడ్డాయని 9 మంది రైతులు అన్నారు. తమకు జీవనాధారమైన పశు వులు మృత్యువాత పథకంతో ఆర్థికంగా తామెంతో నష్టపోయామని ప్రభుత్వం అధికారులు స్పందించి తమను ఆదుకొని నష్ట పరిహారం చెల్లించాలని గిరిజన రైతులు వేడుకుంటున్నారు

# జంతువులను వేటాడేందుకు విద్యుత్ వైర్లు అమరిస్తే కఠిన చర్యలు

## సీఐ వెంకటరమణ, ఎస్సై శంకర్ రావు



**కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) అక్టోబర్ 20:** వన్యప్రాణులను వేటాడేందుకు పంట పొలాల్లోని అడవుల్లోను విద్యుత్తు అమర్చినట్లయితే అటువంటి వ్యక్తులపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వెంకటరమణ మంప ఎస్ఐశంకర్రావు అన్నారు ఆదివారంరాజేంద్రపాలెం వారపు సంతలో వివిధ గ్రామాల నుండి వచ్చిన గిరిజనులకు అడవి జంతువులు హింసించడంపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ జంతువులను హతమార్చేందుకు విద్యుత్తు తెగలు అమర్చడం చట్టరీత్యా నేరమని అన్నారు ఈ తీగలు అమర్చడం వల్ల వన్యప్రాణులకే కాకుండా మానవాళికి కూడా పెను ప్రమాదం పొంచి ఉందని అన్నారు. కావున వన్యప్రాణులను కొరకు విద్యుత్తు తీగలు అమర్చకూడదని సంతకు వచ్చిన గిరిజనులకు అవగాహన కల్పించారు.

# పంచాయతీ ప్రజలతో ఉండడమే తన ధ్యేయం..మాజీ సర్పంచ్ నాగరాజు



**అల్లూరి జిల్లా. దుంబ్రిగుడ. అక్టోబర్ 20. (అఖండ భూమి ):** ప్రజాస్వామ్యంలో చాలా మంది రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు సేవలు అందిస్తామని వస్తారు. అయితే అది అందరికీ వర్తించదు. పాడేరు మండలం వనుగుపల్లి పంచాయతీ బంగారుమెట్ట గ్రామానికి చెందిన పాంగి. నాగరాజు ఆమె భార్య ఏక దాటిగా మూడు సార్లు ఆ పంచాయతీకి సర్పంచులు గా పనిచేసి ప్రజల మన్ననలు పొందారు. ఆయన ఆ పంచాయతీ ప్రజలకు అన్ని వేళలా పదవి ఉన్నా లేకున్నా అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కారం చేయడానికి ఇప్పటికి కృషి చేస్తూనే ఉంటారు. ఆ పంచాయతీ లో వరుసగా మూడుసార్లు సర్పంచ్ గా గెలవడం జరిగింది. పాడేరు మండలంలో ఏ పంచాయతీలో కూడా అన్ని సార్లు సర్పంచ్గా గెలిచిన పరిస్థితులు లేవు. కేవలం మంచితనం వల్లే ఆ పంచాయతీ ప్రజలు గెలిపిస్తూ వస్తున్నారు. తన హయాంలో కందమామిడి నుండి బంగారుమెట్ట వరకు తారు రోడ్డు వేయంచారు. అదే విధంగా మారుమూల ప్రాంతమైన చింతగున్నెల గ్రామానికి తారు రోడ్డు, మంచినీటి సౌకర్యం, కల్పించారు. సుమారు 35 గ్రామాలకు పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు అధికారులతో చర్చించి రప్పించారు. అయితే గత ఎన్నికల్లో స్వల్ప ఓట్లతో ఓడిపోయిన బాధ పడలేదు. మరల రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలే గెలిపిస్తారని నాగరాజు అఖండ భూమి విలేకరితో అన్నారు.

# ఈ నెల 26 నుంచి తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమం.. టిడిపి మండల అధ్యక్షులు సుబ్బారావు




**అల్లూరి జిల్లా. దుంబ్రిగుడ. అక్టోబర్ 20. (అఖండ భూమి ):** తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ 26 నుంచి సభ్యత్వ రుసుము ఎప్పటిలాగే రూ.100 కట్టాలని, ఎవరైనా చనిపోయిన కార్యకర్తలకు రూ.10 వేలు దహన ఖర్చుల కింద ఇవ్వడం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తుడుం. సుబ్బారావు తెలిపారు. ఆయన ఆదివారం స్థానిక పత్రికల వారితో మాట్లాడుతూ సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు ఇన్సూరెన్స్ రూ 2లక్షల నుంచి రూ 5లక్షలకు పెంచడం జరుగుతుందని, అందువల్ల ప్రతీ దేశం కార్యకర్తలు వెంటనే సభ్యత్వం తీసుకోవాలని ఆయన కోరారు.

# గ్రామస్థులు మరియు ఎంపీటీసీ ముద్దా నాని బాబు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయితీ రాజ్ శాఖామాత్యులు , స్థానిక ఎమ్మెల్యే పవన్ కల్యాణ్ కి మొర



**కాకినాడ జిల్లా : పిఠాపురం అక్టోబర్ 20 (అఖండ భూమి ):** ఎంపీటీసీ ముద్దా నాని బాబు మీడియా తో మాట్లాడారు మా గ్రామ పంచాయికి పంచాయితీ సెక్రెటరీ, లేక పోవడంతో అభివృద్ధి కుంటు పడింది గ్రామంలో త్రాగు నీరందించే కుళాయిలు అస్తవ్యస్తంగా తయారయ్యాయి డ్రైనేజీలో చెత్త చెదారం పేరుకుపోవడంతో దుర్వాసన వస్తుంది మురుగు కాల్వలు వల్ల ప్రజలు అనారోగ్యాలు పాలు కావాలి వస్తుంది మా సమస్యలు పట్టించే నాథుడే కరువయ్యాడు. పంచాయితీ సెక్రటరీని, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ ని నియమించి, మా గ్రామ సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు

# పల్లె పండుగలో భాగంగా పలు అభివృద్ధి



**ఆలమూరు అక్టోబర్ 20 (అఖండభూమి):** కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్ఛార్జ్ బండారు శ్రీనివాసరావు లు ఆలమూరు మండలంలోని కూటమి పార్టీల నాయకులతో కలిసి వివిధ గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, డ్రైన్ లకు శంకుస్థాపనలు చేసినారు. పెనికేరు గ్రామంలో 25 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డుకు, డ్రైన్ నిర్మాణమునకు శంకుస్థాపన కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్ఛార్జ్ బండారు శ్రీనివాసరావు పాల్గొన్నారు. గుమ్మిలేరు గ్రామంలో 15 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు మరియు డ్రైన్ నిర్మాణ శంకుస్థాపనలోను, పెదపళ్ల గ్రామంలో 17 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డుకు అలాగే పినపళ్ల గ్రామంలో 25 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు, డ్రైన్ కు శంకుస్థాపన చేసారు. సంధిపూడి గ్రామంలో 20 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డుకు, డ్రైన్ నకు ఆలమూరు గ్రామంలో 33 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యానందరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు మండల టిడిపి అధ్యక్షులు మెర్ల గోపాల స్వామి, ఈదల సత్తిబాబు, ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఎంపిటీసీలు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు, వివిధశాఖల అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, కూటమి పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల మేనిఫెస్టో అమలుపై ధైర్యంగా చెప్పండి. ముఖ్యమంత్రి :చంద్రబాబు




**అల్లూరి జిల్లా. దుంబ్రిగుడ. అక్టోబర్ 20. (అఖండ భూమి ):** ఇచ్చిన మాట ప్రకారం చెత్తపన్ను రద్దు చేశాం. మత్స్యకారుల పొట్టగొట్టే 217 జీవో రద్దు చేశాం.స్వర్ణకారులు కార్పొరేషన్ పెట్టాం. గీత కులాలకు మద్యం షాపుల్లో రిజర్వేషన్లు ఇచ్చాం. అర్చకుల జీతాలు రూ.10 వేలకు పెంపు నాయీ బ్రాహ్మణులకు రూ.25 వేలకు వేతనం పెంపు,ధూపదీప నైవేద్యాలకు రూ.5 వేల నుండి 10 వేలకు పెంచాం. వేద పాఠశాలల్లో చదువుకున్న వారికి నిరుద్యోగ భృతి రూ.3 వేలు కూడా అందిస్తాం.చేనేత వస్త్రాలకు జీఎస్టీ ఎత్తేయాలని కేంద్రాన్ని కోరతాం...కేంద్రం ఇవ్వకపోతే రీయింబర్స్ చేస్తాం.చేనేత కార్మికుల ఇళ్ల నిర్మాణాలకు అదనంగా రూ.50 వేలు అందిస్తాం. పారదర్శక పాలనలో భాగంగా జీవోలు కూడా ఆన్ లైన్ లో పెట్టాం. రాజధాని ఒక్కటే ఉంటుంది...అది అమరావతే. విశాఖ ఆర్థిక రాజధానిగా ఉంటుంది. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తాం. ఓర్వకల్లు, ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చేస్తాం.రైతులకు డ్రిప్ లు అందిస్తున్నాం.పాడి రైతులకు 90 శాతం సబ్సిడీతో షెడ్లు నిర్మిస్తున్నాం. విశాఖ రైల్వే జోన్ క్లియర్ అయ్యింది. రాజధాని రైతులకు రూ.400 కోట్లు బకాయిలు చెల్లించాం. శాంతిభద్రతల విషయంలోనూ రాజీ పడకుండా నేరగాళ్లపై ఉక్కుపాదం మోపుతున్నాం. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఓసీలకు జనాభా దామాషా ప్రకారం పదవులు ఇస్తున్నాం. ఇంటి నిర్మాణానికి రూ.4.30 లక్షలు ఇవ్వడంతో పాటు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్ల స్థలం అందిస్తాం.దీపావళి నుండి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేస్తాం. విటన్నిటిని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎమ్మెల్యేలకు,కార్యకర్తలకు తెలిపారు.

# ఏజెన్సీలో అలరిస్తున్న వలిసెలు ఆస్వాదిస్తున్న పర్యాటకులు







**అల్లూరి జిల్లా. దుంబ్రిగుడ. అక్టోబర్ 20. (అఖండ భూమి ):** గిరిజన ప్రాంతంలో ప్రతి ఏటా అక్టోబర్ నెలలో పసుపు రంగు వలిసె మొక్కలు పర్యాటకులను ఆస్వాదిస్తాయి. మైదాన ప్రాంతం నుండి వచ్చే పర్యాటకులు తప్పనిసరిగా ఫొటోస్ తీసుకుంటారు. గిరి రైతులు పంటలు పోతాయని ఈ నెల అంతా కాపలా కాస్తుంటారు. కొంతమంది రైతులు పర్యాటకుల నుంచి డబ్బులు వసూలుచేస్తారు. ఈ నెలంతా ఏజెన్సీ ప్రాంతంలో వలిసె మొక్కలు ఎంతో ఆహ్లాదకరంగా కనిపిస్తాయి.

# రత్న పల్లెలో వైభవంగా పల్లె పండగ





**వెల్దుర్తి అక్టోబర్ 20 (అఖండ భూమి) :** మండల పరిధిలోని రత్నపల్లి గ్రామంలో పల్లె పండగ కార్యక్రమం రత్న పల్లె టిడిపి నాయకులు కృష్ణారెడ్డి, యువ నాయకులు ఆనంద్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి సీనియర్ నాయకులు సుబ్బరాయుడు, పుల్లగుమ్మి నాగేశ్వర్ రెడ్డిలు హాజరయ్యారు. పల్లె పండుగ కార్యక్రమంలో సిసి రోడ్డు నిర్మాణం కొరకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి ఎన్ఆర్ఈజీఎస్ నిధుల క్రింద గ్రామానికి సిసి రోడ్డు 10 లక్షలతో నిర్మాణం చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుహాసినమ్మ, ఏపీవో లక్ష్మన్న ఈ ఓ ఆర్ డి, టెక్నికల్ అసిస్టెంట్, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పిడుగు పాటుకు ఆవు, దూడ మృతి



**జి మాడుగుల అక్టోబర్ 20. అఖండ భూమి:** మండలంలో ఆకస్మికంగా పిడుగులతో పాటు కురిసిన భారీ వర్షానికి ఆవు దూడ మృతి చెందింది.శనివారం రాత్రి ఆకస్మికంగా పడిన పిడుగుల వల్ల మూగ ప్రాణాలు మృత్యువాత పడింది. జీ.మాడుగుల మండలం లోని గెమ్మెలి పంచాయతి గొడుగురాయి గ్రామంలో శనివారం సాయంత్రం కురిసిన పిడుగుల వర్షానికి వంజరి పిన్నం నాయుడు కు సంబంధించిన ఆవు దూడ మరణించింది. పశువుల సాయంత్రం ఇంటి దగ్గర తీసుకోని రాగానే ఆవు, దూడను పశువుల శాలలోనికి కట్టడానికి వెళ్ళుతుండగా కరెంట్ స్తంభంపై కి పిడుగు పడి, ఆ ప్రభావం పశువులపై పడటంతో అవు, దూడ ప్రాణాలు వదిలిందని పిన్నం నాయుడు తెలిపారు.

# ప్రజాసేవలో పోలీసులు

## రెండు మూడు నెలలుగా...
## పట్టించుకోని రైల్వే అధికారులు..
## ఇబ్బందుల్లో ప్రయాణికులు వాహనదారులు..







**వెల్దుర్తి అక్టోబర్ 20 (అఖండ భూమి) :** వెల్దుర్తి పట్టణంలో స్థానిక రైల్వే బ్రిడ్జి వద్ద పేరుకుపోయిన మట్టినీ రైల్వే అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రయాణికులను వాహనదారులను దృష్టిలో ఉంచుకొని ఎస్సై బి. అశోక్ ఔదార్యంతో ప్రజల కోసం సేవ లు నిర్వహించారు. ఈ సందర్భంగా గత కొన్ని నెలల నుండి వర్షపు నీరు నిల్వ ఉండడం ద్విచక్ర వాహనదారులు పాదాచారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో ద్విచక్ర వాహనదారులు కిందపడి లేస్తున్నారు అన్న విషయాన్ని తెలుసుకున్న స్థానిక ఎస్సై బి అశోక్ మనసు చలించి పేరుకుపోయిన మట్టిని తీసి తన ఔదార్యాన్ని చాటుకున్నాడు. పేరుకుపోయిన మట్టిని తీసేందుకు దాదాపు గంటసేపు వాహనాల ద్వారా మట్టిని తీసివేయడం జరిగింది. దీంతో ప్రయాణికులు పాదాచార్యులు ద్విచక్ర వాహనదారులు పోలీసుల సేవలను చూసి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెూంగార్డు శ్రీకాంత్ విధులు నిర్వహించి ట్రాఫిక్కును అదుపు చేశారు.

# విద్యార్థులకు ప్రాథమిక పాఠశాల నుండే పరీక్షలు ఎలా నిర్వహించాలో తెలియజేయాలి



**అల్లూరి జిల్లా. దుంబ్రిగుడ. అక్టోబర్ 20. (అఖండ భూమి ):** ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు పరీక్షలు నిర్వహించే విధానం తప్పనిసరిగా నేర్పించాలని అప్పుడే వారు ఉన్నత పాఠశాలలలో ఆ విధంగా అలవాటు చేసుకుంటారని కోసోమ్ముడ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విలియంకేరి అన్నారు. విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలోనే గట్టి పునాదిని ఇవ్వాలని అప్పుడే వారు ఉన్నత స్థాయికి వెళ్లే అవకాశం ఉంటుందని అన్నారు.గిరిజన ప్రాంతంలో పిల్లలు చాలా బాగా చదువు తారని వారికి మనమే మంచి భవిష్యత్తు ఇవ్వాలని అన్నారు.

# ముంపులో డైలీ మార్కెట్ ప్రాంతం



**కాట్రేనికోన అక్టోబర్ 20( అఖండ భూమి ):** మండల కేంద్రమైన కాట్రేనికోన్ లో డైలీ మార్కెట్ ప్రాంతం వర్షం నీటితో నిండిపోయింది. కాట్రేనికోన పంచాయతీకి ఆదాయం ఇచ్చే ఈ ప్రాంతంపై నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతుంది. ప్రతి శనివారం ఇక్కడ వారపు సంత జరుగుతుంది. సుదూర ప్రాంతాల నుండి వ్యాపారస్తులు తమ వస్తువులను ఎక్కడ అమ్ముతుంటారు కాట్రేనికోనతో పాటు ఇతర మండలాలకు చెందిన కొనుగోలుదారులు వస్తూ పోతూ ఉంటారు. దీంతోపాటు ప్రతిరోజు మార్కెట్ జరుగుతుంటుంది. కూరగాయలు చేపలు మాంసం వంటివి అమ్మకాలు జరుగుతాయి. కొద్దిపాటి వర్షానికి ఈ ప్రాంతం ముంపుకు గురవుతుంది. ఇక్కడున్న చెరువు ద్వారా నీరు ఓల్డ్ అయినాపురం డ్రైన్ లోకి వెళ్ళాలి. కొంతమంది అక్రమార్కులు ఈ మార్గాన్ని మూసివేసి కట్టడాలు నిర్మించడంతో వర్షం నీరు ఎక్కడికి అక్కడే నిలిచిపోతుంది. అప్పుడప్పుడు పంచాయతీ సిబ్బంది ఇంజన్ల ద్వారా ఈ నీటిని తోడే ప్రయత్నం చేస్తున్నారు. కానీ ఎందుకు కారణమైన ఆక్రమణల తొలగింపుకు మాత్రం వెనుకంజు వేస్తున్నారు. వర్షం నీరు నిలిచిపోవడం వల్ల ఈ ప్రాంతంలో తరచూ అంటు రోగాలు వస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనితో పాటు దోమలు విపరీతంగా పెరగడంతో డెంగ్యూ మలేరియా వంటి రోగాలు కూడా సంక్రమిస్తున్నాయని వీరు అంటున్నారు. ఈ ప్రాంతం వర్షం వచ్చినప్పుడు మునిగిపోవడంతో వ్యాపారస్తులు తమ వ్యాపార లావాదేవీలను నిర్వహించలేకపోతున్నారు. ఆర్ అండ్ బి రోడ్డు పైకి తమ వ్యాపారాలను విస్తరిస్తున్నారు. దీని మూలంగా ట్రాఫిక్కు సమస్యలు ఏర్పడుతున్నాయి. ఎన్నిసార్లు ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నప్పటికీ స్పందించడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆక్రమణలను తొలగించడంతోపాటు డ్రైనేజీని ఏర్పాటు చేయాలని వీరు కోరుతున్నారు. లేనియెడల ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నారు

# పల్లె పండగ కార్యక్రమంలో భూమి పూజలు







**వెల్దుర్తి అక్టోబర్ 20 (అఖండ భూమి) :** మండల పరిధిలోని ఎస్ హెచ్ బోయిన పల్లెలో టిడిపి నాయకులు నర్సింగ్ కాంతారెడ్డి ఆధ్వర్యంలో పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా భూమి పూజలు నిర్వహించారు. ఈ భూమి పూజలకు ముఖ్య అతిథులుగా టిడిపి సీనియర్ నాయకులు బొమ్మిరెడ్డి పల్లె సుబ్బరాయుడు హాజరయ్యారు. ముందుగా స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం నందు, అధికారులు, రైతులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఈ సందర్భంగా రైతులకు ప్రభుత్వం నుండి వస్తున్నటువంటి పథకాలు ఎన్ఆర్ఈజీఎస్ వర్కులు రైతులు ఏ విధంగా ఉపయోగించుకోవాలి అన్న విషయాన్ని రైతులకు వివరించడం జరిగింది. అనంతరం సీసీ రోడ్లు భూమి పూజ, గోకులం భూమి పూజలు నిర్వహించడం జరిగింది. టిడిపి సీనియర్ నాయకులు సుబ్బరాయుడుకు, నాగేశ్వర్ రెడ్డి కి, దృశ్యాలువలు కప్పి పూలమాలలు వేసి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు, ఎంపీడీవో సుహాసినమ్మ, ఈ ఓ ఆర్ డి, ఏపీఓ లక్ష్మన్న, టిడిపి నాయకుడు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

సోమవారం 21-10-2024

# చదువుకునే విద్యార్థులకు సువర్ణ అవకాశం..

### కాస్మోస్ డైరెక్టర్ సురేందర్. సీఈవో రమేష్ కుమార్..

### విద్యార్థులకు అవగాహన సదస్సు..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్: 20 (అఖండ భూమి)** తెలంగాణ. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో అండర్ గ్రాడ్యుయేషన్. పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యార్థులకు విదేశాలకు ఏ విధంగా వెళ్లాలి. ఏ ఏ యూనివర్సిటీలలో విద్యభ్యాసం చేయాలనే అంశాలపై విద్యార్థులకు. విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన సదస్సులు నిర్వహించామని వారన్నారు. ఆర్మూర్ పట్టణంలోని విద్యానగర్ కమ్యూనిటీ హాల్లో ఆదివారం కానా కాస్మోస్ డైరెక్టర్ సురేందర్. సీఈఓ రమేష్ కుమార్ విలేకరుల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. డిగ్రీ పూర్తయిన తర్వాత ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లాలనుకునే విద్యార్థులు స్కాలర్షిప్లు ఎలా పొందాలి. బ్యాంకు నుంచి రుణం ఎలా తీసుకోవాలి. ఆర్థిక స్తోమతను బట్టి సూచిస్తామన్నారు. ఇంజనీరింగ్. బి బి ఏ. నర్సింగ్. బిపిటి. హెూటల్ మేనేజ్మెంట్. బీఎస్సీ కంప్యూటర్స్. బీకాం కంప్యూటర్స్ చదువుకున్న విద్యార్థులు ఉన్నత చదువుల కోసం ఏ దేశం వెళ్తే బాగుంటుందో అవగాహన కల్పిస్తున్నామన్నారు. క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు. ఇతరులు 25 మంది విద్యార్థులు అవగాహన కల్పించామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఉత్సాహం ఉన్నవారు కానా కాస్మోస్ కనెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ థర్డ్ ఫ్లోర్ ప్లాట్చ256/%ఎ%. ఎంట్రీచ్మెంట్ రోడ్. ఈస్ట్ మారేడ్పల్లి సికింద్రాబాద్ లో ఫోన్-8886060951 ను సంప్రదించాలని వారు కోరారు.

# సంఘ సేవలకులు ధర్మం వైపు నడవాలి



**ఏటూరునాగారం, అక్టోబర్20( అఖండ భూమి ):** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ నాయకులు (ఆర్ఎస్ఎస్) ధర్మం వైపు నడవాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఆర్ఎస్ఎస్ కార్యవాహక్ ప్రొఫెసర్ గద్దె రమేష్ అన్నారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది సంవత్సరంలో అడుగుపెట్టిన సందర్భంగా మండలశాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఓడవాడ నుంచి బస్టాండ్ వరకు కరసేవకుల ర్యాలీ 500 మందితో నిర్వహించారు. అనంతరం రామాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో రమేష్ మాట్లాడుతూ సంఘం యొక్క నియమాలను పాటిస్తూ దేశాన్ని ముందుకు తీసుకుపోవాలన్నారు. దేశ రక్షణ కోసం పాటుపడాలన్నారు. కార్యక్రమంలో జిల్లా, మండలాల కరసేవకులు, గ్రామస్తులు, యువత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుంది







### మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

**బెల్లంపల్లి అక్టోబర్ 20 (అఖండభూమి):** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఆదివారం రోజు బెల్లంపల్లి పట్టణంలో ఎంపీడీవో కార్యాలయం సమీపంలో బిఆర్ఎస్ పార్టీ బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆధ్వర్యంలో రైతులకు పక్షాన నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.

**చిన్నయ్య మాట్లాడుతూ...**

రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాలం రైతు భరోసా,ఇవ్వకుండా

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందంటూ నిరసన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వర్షకాలం రైతు భరోసా,తోపాటు రైతు బీమా,4000 రూపాయల పెన్షన్,గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ రైతుల పక్షాన అండగా ఉండి వారికీ ప్రతి పథకాన్ని రైతులకు అందచేసే వారని గుర్తు చేశారు.ఈ ప్రభుత్వం రైతులకు మాట ఇచ్చి తప్పిందని,ఇప్పటికైనా మీరు ఇచ్చిన హామీని రైతులకు అందజేయాలని అన్నారు. అలాగే దుర్గం చిన్నయ్య ఆదేశం మేరకు నియోజకవర్గంలోని నెన్నెల మండలం అలాగే తాండూర్ మండలం,కాసిపేట మండలంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైతులు, నియోజకవర్గ,%ఆ%పట్టణ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**సూర్యాపేట, అక్టోబర్ 20 (అఖండ భూమి) :** 2009-10 విద్యాసంవత్సరంలో 10 వ తరగతి చదివిన పిల్లలమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు ఆదివారం స్థానిక సీతామహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్య బోధించిన గురువులు ఉపేందర్, డీఈఆర్, రఘు, మధుసూదన్, జనార్దన్, శ్రీను, ఎల్లయ్య, నాగరాజులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల రోజులను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. పూలవురు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని అలరించారు. బ్యాచ్లో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన లొడంగి హరీష్, చందుపట్ల శివశంకర్, రేగుల ఉపేందర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బీజేపీ రెండవ దశ సభ్యత్వ నమోదు తుది దశకు చేరుకుంది

### కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 20 (అకాండ భూమి):** బిజెపి రెండవ దశ సభ్యత్వ నమోదు కార్యక్రమం తుది దశకు చేరుకుందని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి అన్నారు.ప్రతి ఇంటికి తిరిగి బీజేపీ సభ్యత్వం చేయించాలని అధిష్ఠానం పిలుపు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ మేరకు100 మంది ప్రాథమిక సభ్యత్వం చేసేనే క్రియాశీల సభ్యత్వానికి అర్హులని తెలిపారు.బూత్ కి 100 చొప్పున సభ్యత్వం తప్పనిసరన్నారు.కామారెడ్డి జిల్లా కార్యాలయంలో కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ గత నెల నరేంద్ర మోది చే ప్రారంభించిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం రెండవ దశ పూర్తి కావస్తుందని బీజేపీ కార్యకర్త ప్రతి ఇంటికి తిరిగి బీజేపీ సభ్యత్వం చేయించాలని అన్నారు. 100 మంది ప్రాథమిక సభ్యత్వం చేసేనే క్రియాశీల సభ్యత్వానికి అర్హులని కావున పార్టీ భాధ్యతలు అన్న ప్రతి ఒక్కరూ 100 మంది చే సభ్యత్వం చేయించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు, నరేంద్ర మోదీ సుపరిపాలన ప్రజలకు వివరించి జాతీయ భావాలు కలిగిన ప్రతి ఒక్కరితో సభ్యత్వం చేయించాలి, బూత్ కు 100 చొప్పున సభ్యత్వం తప్పనిసరి చేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కుంట లక్ష్మారెడ్డి, కౌన్సిలర్ శ్రీనివాస్, మండల అధ్యక్షులు భరత్, శ్రీధర్, రమేష్, రంజిత్, సురేష్, అనిల్, నాయకులు ఆనందరావు, రవీందర్, రఘు, రజినీ కాంత్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన యూనివర్సిటీకి స్థలం కేటాయింపు పూర్తి

### కేంద్రం పచ్చ జెండా



**ములుగు : అక్టోబర్20( అఖండ భూమి ):** గిరిజనులకు ఉన్నత విద్యను అందుబాటులోకి తేవడంలో భాగంగా ములుగు జిల్లా కేంద్రంలోని గట్టమ్మ ఆలయ పరిసర ప్రాంతంలో గిరిజన యూని వర్సిటీ ఏర్పాటు కాన్నుది. ములుగు కేంద్రంగా ఏర్పాటయ్యే యూనివర్సిటీ రాష్ట్రానికే తలమానికం కానుంది. ఉమ్మడి రాష్ట్రం విభజన చట్టమైన సెక్షన్ 93 షెడ్యూల్13(3) ప్రకారం తెలంగాణకు వచ్చిన గిరిజన యూనివర్సిటీ అన్ని విధాలా సౌలభ్యంగా, సౌకర్యంగా ఉన్న ములుగు ప్రాంతంలో ఆవిష్కృతం కానుంది. ఈ నేపథ్యంలో గిరిజన యూనివర్సిటీకి తెలంగాణ ప్రభుత్వం ల్యాండ్ సెలక్ట్ చేసింది. ములుగులో 221 ఎకరాలు ఫైనల్ చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఈ నెల 26న జరిగే క్యాబినేట్ లో తీర్మానం చేయనున్నారు. ఆ తర్వాత సదరు భూమి కేంద్ర ప్రభు త్వానికి అప్పగించనుంది. దీంతో ఏళ్ల తరబడి పెండింగ్ లోని సమస్యకు చెక్ పడనున్నది. ఇక వేగవంతంగా పనులు.. గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు కోసం గత కొన్నేళ్ల నుంచి స్థలం కేటాయించ లేదనే కారణంతో యూనివ ర్సిటీ ఏర్పాటుకు ఆలస్య మైందని కేంద్రం చెప్తూ వచ్చింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం మంత్రి సీతక్క నేతృత్వం లో వివిధ దశల్లో సుదీర్ఘం గా అధ్యయనం తర్వాత స్థలం కేటాయించారు. కేంద్ర ప్రభుత్వ అధికారులతోనూ ఎప్పటికప్పుడు సంప్రదిస్తూ ఈ భూమి కేటాయింపును ఫైనల్ చేశారు. వాస్తవానికి గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు దాదాపు 500 ఎకరాల స్థలం అవసరం అవుతుందని గతంలో కేంద్రం పేర్కొన్నది. అయితే ఒకే చోట అంత అన్ని ఎకరాల భూమి సమ కూర్చడం కష్టమని, రెండు చోట్ల కేటాయించడం వీలవుతుందని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి వివరించింది. దీనికి చాలా ఏళ్ల తర్వాత అంగీకరించిన కేంద్రం, తొలి విడత రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే భూమిని హ్యాండ్ ఓవర్ చేసుకునేం దుకు రెడీ అయింది. ములుగు జిల్లాకు గుర్తింపు ఏజెన్సీ ప్రాంతమైన ములుగు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయంలో అభివృద్ధి వైపు అడుగులు వేస్తూ కొత్త జిల్లాగా రూపాం తరం చెందింది. ఇప్పుడు దేశంలోనే అతిపెద గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు కానుండడంతో ములుగుకు ప్రత్యేక గుర్తింపు దక్కనుంది. మధ్యప్రదేశ్లోని అమర్ టంక్ జిల్లాలో మొదటి గిరిజన యూనివర్సిటీని రూ.1100కోట్లతో నెలకొల్పారు. రెండోది ఆంధ్రప్రదేశ్లో ఏర్పాటైంది. అంతకు మించిన వ్యయం తో మూడో యూనివర్సిటీ ములుగులో ఏర్పాటు కానుంది.

# హామీలపై,వర్షాకాలం రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నిరసన



**ఏటూరునాగారం, అక్టోబర్20( అఖండ భూమి ):** ఏటూరునాగారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం ముందు హామీలపై వర్షాకాలం రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం పై రైతు పక్షాన బీఆర్ఎస్ పార్టీ నిరసన కార్యక్రమం మండల కమిటీ అధ్యక్షులు గడదాస్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో.రాష్ట్ర పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జిల్లా అధ్యక్షులు కాకులమార్రి లక్ష్మణ్ బాబు ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమం ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ నిరసన,కార్యక్రమానికివచ్చేసిన వారిని ఉద్దేశించి గడదాసు సునీల్ కుమార్ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి మాట్లాడుతూ.ఎలక్షన్ హామీలలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను (420 )హామీలను డిసెంబర్ 9 2023 సంవత్సరం అధికారంలోకి రాగానే.అమలు చేస్తామని రాష్ట్రంలో ఉన్న అన్ని దేవతల పై ప్రమాణం చేసి అధికారానికి వచ్చి గద్దెనెక్కి ఈరోజు ప్రజల నడ్డి విరిచేలా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు చేస్తుందని, వర్షాకాలం కింద రైతులకు ఇస్తానన్న రైతు భరోసా పంట చేతికి వచ్చేవరకు కూడా ఇవ్వక పోగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా ఇవ్వలేమని మాట్లాడడం చూస్తుంటే రైతులపై ఈ ప్రభుత్వం తీరు తేట తెల్లం అవుతుందని ఎన్నో అవకాశాల తోటి కాంగ్రెస్ ను గెలిపించిన రైతుల గొంతులో పచ్చి ఎలక్కాయ పడ్డట్టు అయింది. ఎలక్షన్ లో అప్పుడు ఇచ్చిన వాగ్దానాలు ఒకటి కూడా అమలు చేయకుండా రేపు మాపు అంటూ అలాగే కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ కు,ఎలక్షన్లో వాగ్దానం చేయని మూసీ నది ప్రక్షాళనకు 1.50 కోట్లు ఎక్కడనుండి వస్తున్నాయి . మూటలు,దాచుకోవడానికిమూసి నది ప్రక్షాళన తప్ప ప్రజలపై ప్రేమ లేదని ,గ్రూప్ 1 ఉద్యోగాలలో కూడా జీవో నెంబర్ 55 అమలు చేయాలని నిరుద్యోగులు నిరసన తెలియజేస్తుంటే మొండిగా కాంగ్రెస్ ప్రభుత్వం జీవో నెంబర్ 29 ద్వారా గ్రూప్ వన్ పరీక్షలు నిర్వహించాలని చూస్తూ బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాలకు రావలసిన రిజర్వేషన్ దెబ్బతీసి . బీసీ ఎస్సీ ఎస్టీలకు అన్యాయం చేస్తుందని చంద్రబాబు కోవర్టుగా కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి పని చేస్తున్నాడని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుంటే కాంగ్రెస్ మట్టి కొట్టుకొని పోవడం ఖాయమని వారు ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు తుమ్మ మల్లారెడ్డి .సప్పిడి రామ్ నరసయ్య .పిఏసిఎస్ చైర్మన్ కూనూర్ అశోక్ గౌడ్ ధనపునని కిరణ్ .మాజీ సర్పంచ్ ఈసం రామ్మూర్తి.తాడూరి రఘు.దొడ్డ కృష్ణ.కుమ్మరి చంద్రబాబు.అల్లి శ్రీనివాస్.దేవులపల్లి సమ్మయ్య.జాడి బోజారావు. కొండాయి చిన్ని ఎస్సీ సెల్ అధ్యక్షులు వావిలాల రాంబాబు బీసీ సెల్ అధ్యక్షులు.ఐట్టు రమేష్. ఏనుగుల మహేష్. కాళ్ల రామకృష్ణ. మాదరి రాంబాబు. పెంచికల లక్ష్మీనారాయణ యానాల మల్లారెడ్డి.గండేపల్లి నరసయ్య .కొండ గొర్ల తిరుపతి.మంద పెళ్లి చంద్రయ్య. దేపాక శ్రీరాములు.వావిలాల రామ్ నర్సయ్య. కన్నేబోయిన రాజు యాదవ్ రామకృష్ణ.ఆలం సురేష్. చామర్తి మనోజ్.బూర వెంకన్న. చేల నర్సింగారావు. వావిలాల కిషోర్.తదితరులు పాల్గొనడం జరిగింది.



# మెగా రక్తదాన శిబిరం విజయవంతం

### 78 యూనిట్ల రక్త సేకరణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 20 (అఖండ భూమి:** తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీల ఆధ్వర్యంలో ఆదివారం కర్షక్ బిఎడ్ కళాశాలలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతం అయ్యిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులు పదివేలకు పైగా ఉన్నారని అలాంటి చిన్నారులకు 20 రోజులకు ఒక యూనిట్ రక్తం అవసరం ఉందని ఇటీవల కాలంలో రక్తనిధి కేంద్రాలలో రక్తనిల్వలు లేకపోవడంతో చిన్నారులకు కావలసిన రక్తం దొరకకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని,తలసేమియా సికిల్ సెల్ సొసైటీ సూచనల మేరకు ఈ మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని,ఈ శిబిరంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఉన్న రక్తదాతలు మానవతా దృక్పథంతో స్పందించి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవడం జరిగిందని రక్తదానం చేసిన రక్తదాతలకు,సహకరించిన కళాశాలల యజమాన్యాలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఇప్పటివరకు 4000 వేల యూనిట్లపైగా రక్తాన్ని తలసేమియా చిన్నారులకు అందజేసి దేశంలోనే ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో కామారెడ్డి రక్తదాతల సమూహానికి, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ లకుచోటు దక్కడం జరిగిందని ఈ విజయానికి కారణం రక్తదాతలు,మీడియా ప్రతినిధులే అని అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు డాక్టర్ వేదప్రకాష్,ప్రధాన కార్యదర్శి గంప ప్రసాద్,ఉపాధ్యక్షులు జమీల్ హైమద్ డాక్టర్ పుట్ల అనిల్ కుమార్,కిరణ్ సలహాదారులు ఎర్రం చంద్రశేఖర్,ఆర్కే విద్యాసంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జైపాల్ రెడ్డి,శ్రీ ఆర్యభట్ట విద్యాసంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గురువేందర్ రెడ్డి ప్రిన్సిపాల్ దత్తాద్రి,సత్యనారాయణ హనుమంతరావు,విజయ్ కుమార్, నరేందర్ గౌడ్,రక్తదాతలు నిశాంత్ రెడ్డి,అంజల్ రెడ్డి, సాయికుమార్,శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన మద్ది చంద్రకాంత్ రెడ్డి

### హాజరైన జిల్లా ఇంచార్జి , ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ (అకాండ భూమి ):** కామారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా మద్ది చంద్రకాంత్ రెడ్డి ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్యతిథిలుగా జిల్లా ఇంచార్జి ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణరావు, ప్రభుత్వం సలహాదారులు షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్, లు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు అన్ని రంగాలలో ప్రాధాన్యం కల్పిస్తుందని అన్నారు. ప్రజా పాలన కార్యక్రమం చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం జరుగుతుందని, ఎన్నికలలో ఇచ్చిన అన్ని గ్యారెంటీలను అమలు పరచడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర మహిళలు ఉచితంగా బస్సు ప్రయాణం చేస్తున్నారని అన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 10 లక్షల వరకు ఆరోగ్య భీమా అందించడం జరుగుతుందని, రాబోవు రోజులలో జిల్లాలో లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లను అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. కొత్త రేషన్ కార్డులు అందించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.ఇచ్చిన హామీ ప్రకారం ఇప్పటికే రైతన్నలకు రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని, రెండు లక్షల పైన రుణమున్న వారికి కూడా రుణమాఫీ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాష్ శ్రీనివాస్,మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి,సుభాష్ రెడ్డి, ఎడ్ల రాజిరెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి , మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందు ప్రియ చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### 22 న జిల్లా గ్రంథాలయ సంస్థ

# చైర్మన్ ప్రమాణ స్వీకారం

### హాజరుకానున్న మంత్రి సీతక్క,ఎంపీ బలరాం నాయక్ పలువురు నాయకులు



**ములుగు,అక్టోబర్ 20( అఖండ భూమి ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే ప్రకటించిన జిల్లా సంస్థల చైర్మన్ పదవిలో భాగంగా ములుగు జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ పదవి బానోతు రవిచందర్ కు రావడం సంతోషంగా ఉందని,ములుగు జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ పదవి పొందిన సందర్భంగా ఈ నెల 22 మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలోని డీఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటలకు ఘనంగా ప్రమాణస్వీకార కార్యక్రమం ఎర్పాటు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మన ప్రియతమ నాయకురాలు రాష్ట్ర మంత్రి సీతక్క , పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ గ్రంథాలయ సంస్థ స్టేట్ చైర్మన్ రియాజ్ స్టేట్ సాప్ చైర్మన్ స్టేట్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివసేన రెడ్డి ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ , యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దనసరి సూర్య ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,జిల్లా మండల అనుబంధ సంఘాల నాయకులు,జిల్లా మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మహిళ నాయకులు,మైనారిటీ సంఘాల నాయకులు, ఎస్టీ సెల్ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు,బీసీ సెల్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు ,కార్యకర్తలు, కాంగ్రెస్ కుటుంబ అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరుకుంటున్నాము.

# బైకు దొంగ అరెస్ట్..

## పోలీసులు వివరాలు వెల్లడించరు..? మనమే వెతుక్కోవాలేమో..?




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్: 20 (అఖండ భూమి):** ఆర్మూర్ లో గత మూడు రోజుల క్రితం ఆర్కే కాంప్లెక్స్ నుండి దొంగలించబడ్డ స్ప్లెండర్ ప్లస్ ఏపీ 25-%వీ%-2927 బైకు ఆదివారం మహాలక్ష్మి కమాన్ నవనాథ్ పెయింట్స్ వద్ద అదే బైక్ పై దర్జాగా వెళ్తుండగా బైకు బాధితుడు శ్రీనివాస్ అనే వ్యక్తి గుర్తించి బైకును ఆపి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఏఎస్ఐ లక్ష్మణ్ దొంగను వాహనంపై పోలీస్ స్టేషన్కు తరలించారు. అనంతరం బాధితుడు శ్రీనివాస్ మాట్లాడుతూ గత మూడు రోజుల క్రితం ఆర్కే కాంప్లెక్స్ నుండి బైకు దొంగిలించబడిందని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఆధార్ కార్డు వివరాలు చూస్తే పస్తం రవి ఈత్వార్ పేట్ గ్రామం జలాల్ పూర్ అడ్రస్ ఉందని తెలిపాడు. బైక్ నెంబర్ ప్లేట్ 2927 అయితే 292 గా మార్చారని చెప్పాడు. ఇలా వాహనాలు ఎన్నో దొంగలించబడుతున్న పోలీసులు మాత్రం వివరాలను వెల్లడించరు..? ఇకపై పోయిన బైక్లను మనమే వెతుక్కోవాలేమో..?

# అక్టోబర్ 22 న నల్లగొండ అమ్మవారి పండగ



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం అక్టోబర్ 20 అఖండ భూమి:** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం గుమ్మడి గొంద గ్రామంలో అక్టోబర్ 22 మంగళవారం శ్రీశ్రీశ్రీ నల్లగొండ అమ్మ వారి పండగ ఘనంగా నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ వారు తెలిపారు మంగళవారం వేకువజామునే పూజలు అభిషేకములు నిర్వహించబడతాయని అమ్మవారికి పసుపు కుంకుమ పూజా సామాగ్రి తో అమ్మవారిని దర్శించుకొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని భక్తులకు సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేశామని మధ్యాహ్నం మూడు గంటల నుండి అమ్మవారి సంబరం మొదలవుతుందని అమ్మవారి ఊరేగింపు లో కోలాటములు హరి భజనలు డబ్బులు సాంస్కృతిక ఆధ్యాత్మిక మందు గుండి సామాగ్రితో అమ్మవారి ఊరేగింపు జరుగుతుందని ఈ కార్యక్రమంలో భక్తులు ప్రజలు విచ్చేసి అమ్మవారి ఆశీస్సులు పొందాలని శ్రీశ్రీశ్రీ నల్లగొండ అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు

# సరుగుడు పంచాయితీలో దోమతెరలు పంపిణీ



**నాతవరం అక్టోబర్ 20 (అఖండభూమి):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం సరుగుడు పంచాయతీ శివారు ఎరుకన్నపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు వివి సతీష్ చిన్న మాజీ తెలుగుదేశం పార్టీ సరుగుడు ఎంపిటిసి క్రీస్తు శేషులు బండి చిన్నబ్బాయి సతీమణి ఇంటింటికి దోమతెరలు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం గతంలో దోమతెరలు పంపిణీ చేయడం జరిగిందని గత నెల రోజులుగా తుఫాను కారణంగా అతి ఎక్కువగా వర్షాలు కోరడం వలన గిరిజన గ్రామాల్లో నీటి నిల్వలు ఎక్కువగా ఉండటం వలన దోమలు ఏర్పడి తద్వారా డెంగ్యూ టైఫాయిడ్ మలేరియా జ్వరాల బారిన గిరిజనులు పడకుండా ఉండాలని ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గిరిజన ప్రాంతాలలో గిరిజనులకు దోమతెరలను పంపిణీ చేయడం జరిగిందని ప్రతి ఒక్కరూ దోమతెరలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు గిరిజన మహిళలు తదితరులు పాల్గొన్నారు

# గురిజేపల్లిలో పోలీసులు కార్డెన్ సెర్చ్

## సీఐ ప్రభాకర్ రావు, ఎస్సై చౌడయ్య ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు




**స్టాఫ్ రిపోర్టర్ ఎర్రగొండపాలెం అక్టోబర్ 20 (అఖండభూమి):** ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం మండలం గురిజేపల్లి గ్రామంలో సీఐ ప్రభాకర్ రావు, ఎస్ఐ చౌడయ్య ఆధ్వర్యంలో ఆదివారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. జిల్లాలో చెడ్డి గ్యాంగ్ కదలికలు ఉన్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఇంటి ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించి సరైన ధ్రువపత్రాలు లేని 14 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# చెరువుని తలపిస్తున్న నాతవరం గ్రామ కాలువ గట్టు బ్రిడ్జి



**నాతవరం అనకాపల్లి జిల్లా అక్టోబర్ 20 అఖండ భూమి:** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో ఆదివారం అకాల వర్షం కొరవడంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దిగువ భాగమునగల తాండవ కాలవ గట్టు పై చెరువుని తలపిస్తున్న నీరు ఉండడంతో ప్రజల రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది అది చూసిన కొంత మంది వ్యక్తులు బ్రిడ్జి పై ఉన్న నీరుని తొలగించడానికి ప్రయత్నించి నీరుని కాలువలోకి తొలగించారు బ్రిడ్జిపై నీరు ఉండడానికే ఎగువన ఉన్న వర్షపు నీరు డ్రైనేజీలు లేక రోడ్డుపైనే శివతాండవం ఆడుతుందని దీనివలన ప్రధాన తారు రోడ్డు గుంతల మయం అయిందని అధికారులు దృష్టి సాధించి బ్రిడ్జిపై నీరు నిల్వ లేకుండా చేయాలని పలువురు గ్రామస్తులు వాపోతున్నారు.

# టిడిపి తోనే అభివృద్ధి సాధ్యం

# మాజీ సర్పంచ్ తలారి శిరీష

## సిసి రోడ్లుకు భూమి పూజ చేస్తున్న టిడిపి నాయకులు



**పత్తికొండ అక్టోబర్ 20 అఖండ భూమి :** టి డిపి ప్రభుత్వంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభి వృద్ధి చెందుతుందని మాజీ సర్పంచ్ తలారి శిరీష అన్నారు రా ష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప ల్లె పండుగ పత్తికొండ మండలంలో విస్తృతం గా ప్రభుత్వ పనులకు భూమి పూజలు ని ర్వహిస్తున్నారు.ఆదివారం మండల పరిధి లోని కోతిరాళ్ళ గ్రామ పంచాయతీలో ఎమ్మె ల్యే కెఈ.శ్యామ్ బాబు నిధుల కింద పది ల క్షల రూపాయలు గ్రామంలో సిసి రోడ్ల కోసం విడుదల చేయగా మాజీ సర్పంచ్ తలారి శి రీష ఆధ్వర్యంలో సిసి రోడ్లకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ పత్తికొండ నియోజకవర్గాన్ని గతంలో పాలించిన వైఎస్ఆర్సిపి ప్రభుత్వం గ్రామాల లో ఏ విధమైన అభివృద్ధి చేసిందని అంటే ప్రజలు శూన్యమని చెప్తామని అన్నారు. కేం ద్ర ప్రభుత్వ సహకారంతో కూటమి ప్రభు త్వంలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామి రాష్ట్రంగా ఎ దుగుతుందనే విశ్వాసం ఉందని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం గ్రామాలకు నిధులు ఇవ్వకపోగా కేంద్రం ఇచ్చిన నిధులు కూడా దోచేశారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి నాలుగు నెలల కాలంలోనే ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో గ్రామా లు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నా యని అన్నారు.నియోజకవర్గ పరిధిలోని ప్ర తి గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణాలు జలజీ వన్ మిషన్ ద్వారా ఇంటింటికి కులాయిలు ఏర్పాటు చేయడంలో ఎమ్మెల్యే కెఈ. శ్యా మ్ కుమార్ దృఢ సంకల్పంతో చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయ కులు తలారి నాగేష్,మాజీ సొసైటీ డైరెక్టర్ మధ్యాహ్నం,లాలప్ప.నారాయణ.మునిస్వామి.రామాంజనేయులు ఏపీ డి.పకీర ప్ప.ఆవుల రత్నం,జిలాన్, ఇరిగేషన్ అధికా రులు రాద వివిధ శాఖల అధికారులు తది తరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి వర్యులు గుమ్మడి

# సంధ్య రాణికి పూల బొకే తో మర్యాదపూర్వకముగా కలిసిన

## అనంతగిరి జడ్పిటిసిదీసరిలిగంగరాజు

## సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోమెలనాగులు



**అల్లూరి జిల్లా. దుంబ్రిగుడ. అక్టోబర్.20. (అఖండ భూమి ):** మంత్రి వర్యులు దృష్టికి అనంతగిరి జడ్పీటీసీ మండలంలో నెలకొన్న పలు సమస్యలు పరిస్కారం కోరుతూ అలాగే పాతకోట ఏకలవ్యమోడల్ రెసిడెన్షియల్ పాఠశాల (%జువీ=వా%) కు భూములు ఇచ్చిన రైతులకు నాన్ టీచింగ్ పోస్టులను కేటాయించి బాధితులకు ఉద్యోగాలు ఇవ్వాలని, మన్యం జిల్లా సాలూరు లో మంత్రి నివాసం వద్ద కలిసి పలు సమస్యలు పరిస్కారం కొరకు వినతి పత్రాలు ఇచ్చిన అనంతగిరి జడ్పిటిసి దీసరిగంగరాజు మరియు బాధిత రైతులు ఈ సందర్భంగా అనంతగిరి జడ్పిటిసి దీసరి గంగరాజు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్య రాణి మాట్లాడుతూ అనంతగిరి మండల కేంద్రం పరిధిలో ప్రభుత్వ భూములు లేకపోవడంతో 2020-21 సంవత్సరంలో అనంతగిరి పంచాయితీ పాతకోట గ్రామంలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి గిరిజనులు సాగులో ఉన్న జిరాయితి భూములు అప్పటి ప్రభుత్వ జిల్లా అధికారులు ఐటీడిఎ ప్రాజెక్టు అధికారి, రెవెన్యూ అధికారులు పాఠశాల నిర్మాణానికి భూములు ఇస్తే అందులో నాన్ టీచింగ్ లో ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇవ్వడంతో బావి తరాల పిల్లల భవిష్యత్తు కోసం మా భూములు పాఠశాల నిర్మాణానికి ఇవ్వడం జరిగిందని మా వారసత్వ జీవనం వ్యవసాయం కోల్పోయం %జువీ=వా% నియమించే ఉద్యోగాలలో భూములు ఇచ్చిన రైతులకు ఉద్యోగాలు కేటాయించాలని కోరడం జరిగిందని అనంతరం అనంతగిరి మండలం సమస్యలు రోడ్లు మారుమూల గ్రామాల్లో రోడ్డు సౌకర్యాలు కల్పించాలని ఎగువశోభ పంచాయితీ మరదగుడ కాఫీ ప్లాంటేషన్ నుండి జాముగుడ మీదుగా ఎగువశోభ పంచాయితీ కేంద్రానికి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలనిలంగుపర్తి పంచాయితీ ఒనుకొండ నుండి గడ్డిబంద మీదుగా పినకోట పంచాయితీ కేంద్రం వరకు రోడ్డు నిర్మించాలనిమండలంలో మారుమూల ప్రాంతాల్లో అన్నింటికి రోడ్లు కల్పించాలని కోరడంతోస్పందించిన మంత్రి రోడ్లు కోసమే ప్రత్యేకమైన సమావేశం ఏర్పాటు చేస్తామని పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తోపాటు అనంతగిరి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోమెల నాగులు అనంతగిరి వైస్ సర్పంచ్ పాంగి.అర్జున్ ఏకలవ్య పాఠశాలకు భూములు ఇచ్చిన రైతులు నందుల దొన్ను,చిట్టంభీమన్న,చిట్టం అప్పలరాజు,పాంగి.కొండప్ప,చిట్టం.చిన గాసి,చిట్టం.వెంకటరావు,చిట్టం.సింహాద్రి,నందుల.శ్రీను చిట్టం.ఆనంద్ కుమార్ గిరిజన సంఘం నాయకులు నరాజీ సురేష్ బాబు, కొర్ర.భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 23వ తేదీన కాంగ్రెస్ పార్టీ అరకులోయ

# నియోజకవర్గ నాయకుల, కార్యకర్తల సమావేశం




**అల్లూరి జిల్లా. దుంబ్రిగుడ. అక్టోబర్ 20. (అఖండ భూమి ):** మండల అధ్యక్షులునాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పాచి పెంట చిన్నస్వామి ఏపీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు తెలిపారు. ఆదివారం అరకు లోయలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా మిత్రులకు ఒక ప్రకటన విడుదల చేశారు.ఏపీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పాచిపెంట చిన్నస్వామి బుధవారం ఉదయం 10 గంటలకు అరకు లోయ అంజలి రెసిడెన్సి ప్రాంగణం వద్ద ఏపీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శ్రీమతి పాచి పెంట శాంత కుమారి ఆధ్వర్యంలో అరకు లోయ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం విస్తృత స్థాయి మరియు గిరిజన హక్కులు చట్టాల కోసం ఈ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పాచిపెంట చిన్న స్వామి మాట్లాడుతూ ఈ సమావేశానికి ముఖ్య అతిది గా ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర చైర్ పర్సన్ రీమాలినవభారత్ మరియు అల్లూరి సీతారామరాజు జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సతక బుల్లిబాబు విచ్చేయుచున్నారని అందువల్ల 2024 కాంగ్రెస్ పార్టీ తరపున అసెంబ్లీకి పోటీ చేసిన అభ్యర్థి మరియు ఆశహావులు గతంలో జెడ్పిటిసిగా ఎంపీటీసీలుగా సర్పంచులు గా వార్డు మెంబర్లుగా పోటీ చేసి ఉన్న అభ్యర్థులు అరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల నాయకులు కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయగలరని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు అందరికీ ప్రేమ పూర్వకంగా స్వాగతం పలుకుచున్నామని ఈ కార్యక్రమంలో ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ తెలగంజి సోమేశ్వరరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాంగి గంగాధర్,మండల ప్రధాన కార్యదర్శి శెట్టి భగత్ రాం,నాయకులు సమరెడ్డి బంగార్రాజు, శెట్టి రామచంద్ర రావు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయం సిబ్బంది పర్యవేక్షణలో ముమ్మరంగా సాగుతున్న డ్రైనేజీ పారిశుద్ధ్య పనులు



**నర్సీపట్నం, అక్టోబర్-20( కండ భూమి ):** నర్సీపట్నంలో - స్థానిక వార్డులన్నిటిలో ఏకధాటిగా కొనసాగుతున్న డ్రైనేజీ కాలువల శుభ్రపరచడం, చెత్తకుప్పల పారిశుద్ధ్య పనులతో, అలాగే ఇళ్ల ల పరిసర ప్రాంతాలలో గల మొక్కలను తొలగించు వంటి పనుల కార్యక్రమాలు జోరుగా జరుగుతున్నాయి. అయితే కాలువ పనులను చేపట్టి డ్రైనేజీ కాలువలు చెత్తను తీస్తుండటం పట్ల స్థానిక ప్రజలంతా సంతోషాన్ని వ్యక్తం చేసేవారుగా కనిపిస్తున్నారు. ఇందులో భాగంగానే స్థానిక మూడో వార్డు సచివాలయం సిబ్బంది పర్యవేక్షణలో కొన్ని రోజుల తరబడి నిర్విరామంగా డ్రైనేజీ కాలువల పనులు చేపట్టి డ్రైనేజీ కాల్వల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించుట వంటి జరిపించే వారిగా పనులు జరుగుతున్నాయని ఈ సందర్భంగా తెలియపరచడం జరిగింది. అయితే ఇక్కడి పనులన్నీ సచివాలయం సానిటరీ అధికారి ప్రసాద్ పర్యవేక్షణలో జరుగుతున్నట్లు తెలియజేశారు. అలాగే సిబ్బంది మాట్లాడుతూ నర్సీపట్నం మున్సిపల్ కమిషనర్ జె సురేంద్ర ఆదేశాల మేరకు వార్డు నందు డ్రైనేజీ పనులు ముమ్మరంగా జరుగుతున్నట్లుగా తెలియపరిచారు. అయితే వార్డులో గల కాలనీవాసులు ప్రతిరోజు డ్రైనేజీ కాలువలు శుభ్రపరచు పనులు చేస్తుండటం పట్ల ఎనలేని సంతోషాన్ని వ్యక్తపరిస్తున్నట్లుగా కనిపిస్తున్నారు. అయితే వీధుల్లో కొన్నిచోట్ల కరెంటు స్తంభం వెలుతురు లేని సమస్యలు ఉన్నాయని కరెంటు వెలుతురు లేని కారణంగా రాత్రి సమయాల్లో ఎంతోమంది డ్రైనేజీ కాలువల్లో పడిపోవటాలు గాయాల బారిన పడటం వంటివి ఇక్కడ ఎన్నోసార్లు జరిగి ఉన్నందున కావున కరెంటు వీధిలైట్లు పట్ల కూడా పరిష్కార మార్గంగా చూడాలనిటట్లు వీరంతా కోరుకుంటున్నారు. కావున కరెంటు సమస్యల పట్ల కూడా దృష్టి సారించాలంటూ కూడా తెలియపరుస్తున్నామంటే పేర్కొన్నారు. అయితే ప్రతిరోజు వార్డులో డ్రైనేజీ కాలువ పనులు జరుగుతుండటం పట్ల ఇక్కడి ప్రజలంతా సహాయ సహకారాలు అందించేవారుగా కనిపించడంతో పాటు తమ కాలువలన్నీ శుభ్రం అవుతుండటం పట్ల సంతోషాన్ని తెలుపుతున్నారు. అలాగే ఇక్కడ జరిగే పనులతో పాటు సానిటరీ అధికారి, సిబ్బంది కాలనీవాసులకు తమ చుట్టూ ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వంటి సూచనలను ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సానిటరీ ప్రసాదు, సచివాలయం సిబ్బంది, అలాగే మున్సిపల్ సిబ్బంది, పలువురు కాలనీవాసులు మహిళలు పాల్గొన్నారు.

## రెచ్చిపోయిన ఉగ్రవాదులు

# కాల్పుల్లో వైద్యుడు సహా ఆరుగురు మృతి



జమ్మూకాశ్మీర్‌లో ఉగ్రవాదులు మరోసారి రెచ్చిపోయారు. గాందర్‌బల్ జిల్లాలోని సోన్‌మార్గ్ ప్రాంతంలో ఓ సొరంగ మార్గం నిర్మాణ ప్రదేశంలో ఉగ్రవాదులు విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు.ఈ కాల్పుల్లో ఓ వైద్యుడు సహా మరో ఐదుగురు వలస కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న భద్రతా బలగాలు ఘటనా స్థలానికి చేరుకుని ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నాయి.ఉగ్రవాదుల కోసం వేట కొనసాగిస్తున్నాయి భద్రతా దళాలు. దాడి చేసిన వారిని గుర్తించడానికి సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించినట్లు పోలీసు అధికారులు తెలిపారు. పరిస్థితిని అంచనా వేయడానికి కాశ్మీర్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఐజిపి), వికె బిర్దితో సహా ఉన్నత భద్రతా అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ దాడిని జమ్మూకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తీవ్రంగా ఖండించారు. ఇదో పిరికిపంద చర్యగా పేర్కొన్నారు. సోన్ మార్గ్ ప్రాంతంలో స్థానికేతర కార్మికులపై దాడి దిగ్భ్రాంతికరమని అన్నారు. ఇది దారుణ ఘటన అని వ్యాఖ్యానించారు. బాధితులు కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులో పనిచేస్తున్నారు. నిరాయుధులైన అమాయకులపై జరిగిన ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా అని ఒమర్ అబ్దుల్లా సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు. ఇద్దరు ఉగ్రవాదులు తుపాకులతో కాల్పులు జరపడంతో ఆరుగు మృతి చెందారని ప్రత్యక్షసాక్షులు తెలిపారు. మరో ముగ్గురు గాయపడ్డారని తెలిపారు. కాగా, రెండు రోజుల క్రితమే షోపియాన్ జిల్లాలో బీహార్‌కు చెందిన వలస కార్మికుడిని ఉగ్రవాదులు చంపారు. కేంద్ర పాలిత ప్రాంత ముఖ్యమంత్రిగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణ స్వీకారం చేసిన నాలుగు రోజులకే ఈ దాడులు జరిగాయి.



# వింటర్ స్టైల్‌లో అదరగొట్టిన నేషనల్ క్రష్!

స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న సోషల్ మీడియాలో తన గ్లామర్ తో ఎప్పటికప్పుడు హాట్ టాపిక్ గా నిలుస్తూ ఉంటుంది. రీసెంట్ గా ఆమె చేసిన ఫోటోషూట్ మరోసారి అందర్నీ ఆకట్టుకుంది. రష్మిక తన ఇన్‌స్టాగ్రామ్‌లో Onitsuka Tiger Autumn Winter 2024 కలెక్షన్‌ను ప్రదర్శిస్తూ కొన్ని అద్భుతమైన ఫోటోలను పోస్ట్ చేసింది. ఈ ఫోటోలలో రష్మిక నగర వాతావరణంలో వింటర్ వేర్‌ను సరిగ్గా ప్రదర్శిస్తూ స్టన్నింగ్ లుక్స్ లో కనిపిస్తోంది. ఫోటోషూట్‌లో భాగంగా, రష్మిక టాప్ నాట్ లో జుట్టు సర్దుకుని, చలికాలం ఫ్యాషన్ అవుట్‌ఫిట్స్‌లో దర్శనమిచ్చింది. ఒక ఫోటోలో బ్లాక్ జాకెట్ ధరించి, ఆకర్షణీయమైన పోజ్ లో నిలబడిన రష్మిక ఆ లుక్‌కి మరో సొగసును తీసుకొచ్చింది. మరో ఫోటోలో ఆమె పర్ఫెక్ట్ టోన్ మేకప్‌తో సహజత్వం కనబరిచింది. రష్మిక తన ఫ్యాషన్ సెన్స్‌తో మామూలుగా ఉండదు అని మరోసారి ప్రూవ్ చేసింది. రష్మిక సినిమాల విషయానికొస్తే, ప్రస్తుతం ఆమె చేతి నిండా పలు భారీ ప్రాజెక్టులు ఉన్నాయి. బాలీవుడ్‌లో విక్కీ కౌశల్ సరసన 'చావా' సినిమాలో నటిస్తోంది. అదే విధంగా, శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'కుబేర' అనే సినిమాతో బిజీగా ఉంది. వీటితో పాటు 'గర్ల్‌ఫ్రెండ్' మూవీలో దీక్షిత్ శెట్టితో స్క్రీన్ షేర్ చేసుకుంటోంది. ఇవి కాకుండా, టాలీవుడ్‌లో అద్భుతమైన విజయం సాధించిన 'పుష్ప' సీక్వెల్ 'పుష్ప 2' లో శ్రీవల్లిగా రష్మిక మరోసారి అలరించనుంది. రష్మిక కెరీర్‌లో మొదటగా కన్నడ సినిమాలతో నటన మొదలుపెట్టినా, తెలుగులో ఆమెకు వచ్చిన గుర్తింపు అంతా ఇంతా కాదు. 'గీత గోవిందం,' 'సరిలేరు నీకెవ్వరు' వంటి సినిమాలతో ఆమె టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా మారింది. ఇప్పుడు నార్త్ ఇండియా వరకు తన సత్తా చాటుకుంటూ పాన్ ఇండియా స్టార్‌గా ఎదుగుతోంది. రష్మిక అందం, అభినయం మాత్రమే కాదు, ఆమె ఫ్యాషన్ సెన్స్ కూడా ప్రతిసారీ హైలైట్ అవుతూ ఉంటుంది.







# చిలిపిగా మృణాల్ గ్లామర్ మెరుపులు..

చిలిపిగా మృణాల్ గ్లామర్ మెరుపులు.. టాలీవుడ్ అందాల తార మృణాల్ ఠాకూర్ ఎలాంటి డ్రెస్ వేసినా కూడా ఆ డ్రెస్సుకే అందం వస్తుంది. ఆ తరహాలో అమ్మడు స్టిల్స్ ఇస్తుంటుంది. ఇక ఇటీవల విడుదల చేసిన ఫోటోషూట్ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తన కాఫీ టైమ్ గురించి చెబుతూ ఒక క్యాప్షన్ కూడా ఇచ్చింది. ఈ ఫొటోలు నెటిజన్లని ఆకట్టుకుంటున్నాయి. తన శైలి, హావభావాలు, నవ్వు, బాడీ లాంగ్వేజ్ తో కట్టిపడేస్తున్న మృణాల్ ఠాకూర్, ఫోటోషూట్‌లో చక్కగా మెరిసిపోతోంది. ఈ ఫొటోలో మృణాల్ ఠాకూర్ తాను చదివే పుస్తకాన్ని చేతిలో పట్టుకొని, అందమైన జ్యువెలరీని ధరించి కనిపిస్తోంది. గౌరీ అండ్ నైనిక డిజైన్ చేసిన డ్రెస్ ఆమె అందాన్ని మరింతగా హైలైట్ చేస్తోంది. అంతేకాకుండా, ఈ ఫోటోషూట్‌లో ఆమె చేతిలో టీ కప్పుతో ఉన్న పోజ్ కూడా కాఫీ బ్రేక్ యొక్క సింప్లిసిటీని ప్రతిబింబిస్తోంది. మేకప్ ఆర్టిస్ట్ మిస్ బ్లెండర్ మరియు హెయిర్ స్టైలిస్ట్ దీపాలీ దీటా ఈ లుక్‌లో ఆమెను మరింత అందంగా తీర్చిదిద్దారు. ఈ ఫోటోల్లో మృణాల్ ఠాకూర్, క్లాసిక్ లుక్‌తో అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ ఫోటోషూట్ కోసం ఆమె ఇచ్చిన పాజిటివ్ ఎక్స్‌ప్రెషన్ నెటిజన్ల నుంచి ఫుల్ మార్క్స్ తెచ్చుకుంటోంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ ఫోటోలు 5 లక్షల 18 వేలకుపైగా లైకులు పొందాయి. మృణాల్ సోషల్ మీడియాలో ఎంత యాక్టివ్‌గా ఉంటుంది. ఇక తన అభిమానులకు ఎప్పటికప్పుడు కొత్త లుక్స్‌తో ఎలా కనెక్ట్ అవుతుందో ఈ ఫోటోలు నిరూపిస్తున్నాయి. ప్రస్తుతం మృణాల్ ఠాకూర్ టాలీవుడ్, బాలీవుడ్‌లో పలు ప్రాజెక్టులలో బిజీగా ఉంది. గతంలో 'సీతారామం'తో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన మృణాల్, ఇప్పుడు మరికొన్ని కంటెంట్ ఉన్న సినిమాలను లైన్ లో పెట్టింది. అలాగే తమిళంతో కూడా ఒక రెండు సినిమాలు చేయబోతోంది. మరి ఆ సినిమాలు అమ్మడికి ఎలాంటి క్రేజ్ తీసుకు వస్తాయో చూడాలి



# త్రిప్తి.. తృప్తి.. సంతృప్తి..!



గ్లామర్ ఫీల్డ్ లో ఎన్నాళ్ల నుంచి పనిచేస్తున్నాం అన్నది కాదు ఎప్పుడు క్రేజ్ తెచ్చుకున్నాం అన్నది ఇంపార్టెంట్. అలాంటి విషయాలు తమకు రావాల్సిన గుర్తింపు లేట్ గా వచ్చిన వారికి బాగా అర్థమవుతుంది. అలాంటి వారిలో కచ్చితంగా బాలీవుడ్ అందాల భామ త్రిప్తి డిమ్రి ఉంటుంది. యానిమల్ సినిమాలో ఛాన్స్ ఆమె ఫేట్ మార్చేసిందని చెప్పొచ్చు. అంతకుముందు కూడా త్రిప్తి సినిమాలు, వెబ్ సీరీస్ లు చేసింది కానీ ఆమెకు సరైన గుర్తింపు రాలేదు. కానీ ఎప్పుడైతే యానిమల్ రిలీజైందో బీ టౌన్ ఆడియన్స్ అంతా త్రిప్తి పేరునే జపించేలా చేసింది. ఆ సినిమాలో హీరోయిన్ గా నటించిన రష్మిక కన్నా త్రిప్తికే ఎక్కువ పాపులారిటీ వచ్చిందని చెప్పొచ్చు. ఇక ఒక్కసారి లైం లైట్ లోకి వచ్చాక ఆఫర్లు వాటంతట అవే వచ్చేస్తాయి. అందులో భాగంగానే త్రిప్తి వరుస అవకాశాలు అందుకుంటుంది. యానిమల్ తర్వాత తన కెరీర్ పరంగా వేగాన్ని పెంచుకున్న త్రిప్తి సినిమాల సక్సెస్ రేటు ఎలా ఉన్నా తన పేరు వినిపించేలా చేసుకుంటుంది. ఇక సినిమా ఫలితాలు ఎలా ఉన్నా వాటితో పాటు సోషల్ మీడియా ఫోటో షూట్స్ తో కూడా త్రిప్తి ఇంప్రెస్ చేస్తుంది. తన మార్క్ గ్లామర్ షో చేస్తూ త్రిప్తి తన ఫాలోవర్స్ ని సంతృప్తి చెందేలా చేస్తుంది. లేటెస్ట్ గా అద్దం ముందు చీరందంతో అమ్మడు చేస్తున్న గ్లామర్ షో ఆడియన్స్ కు పిచ్చెక్కిస్తుందంటే నమ్మాల్సిందే. తన చూపులతో త్రిప్తి చేస్తున్న క్రేజీ స్కిన్ షో కుర్రాళ్ల మతులు పోగొతుంది. సినిమాల లెక్క ఎలా ఉన్నా అమ్మడికి వచ్చిన ఈ ఫాలోయింగ్ కి ఇలా ఫోటో షూట్స్ చేసినా చాలు అనిపించేలా కనిపిస్తుంది. బాలీవుడ్ లో సినిమా వెంట సినిమా చేస్తున్న త్రిప్తి సౌత్ సినిమా ఆఫర్లు వస్తున్నా ఎందుకో అమ్మడు ఆలోచిస్తుందని తెలుస్తుంది. ముఖ్యంగా తెలుగు మేకర్స్ త్రిప్తిని తెలుగులో నటింప చేయాలని ఉత్సాహంగా ఉన్నారు. మరి అది ఏ సినిమా అవుతుంది అన్నది చూడాలి. ఏది ఏమైనా త్రిప్తి ఇదివరకు కెరీర్ కన్నా యానిమల్ తర్వాత ఆమె ఉత్సాహంతో పనిచేస్తుంది. ఈ టైం లో టాలీవుడ్ ఆఫర్ కూడా వస్తే త్రిప్తి రేంజ్ మరింత పెరిగే ఛాన్స్ ఉంటుంది.





Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559